


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 25-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 41 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### జీఎస్టీ రిటర్న్‌లపై

# జరిమానా రద్దు

## వృద్ధి రేటు బాగానే ఉంది




దిల్లీ: ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు గానూ జీఎస్టీ రిటర్న్‌లను గడువు పూర్తయిన తర్వాత దాఖలు చేసిన వారిపై జరిమానాలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంగళవారం వెల్లడించింది. పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ఆగస్టు, సెప్టెంబర్ నెలల జీఎస్టీ రిటర్న్‌లను ఆలస్యంగా చెల్లించిన వారిపై విధించిన జరిమానాను రద్దు చేస్తున్నాం అని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ నేడు ట్వీట్ చేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థ మూలాలు బలంగా ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. గత మూడేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ, వృద్ధిరేటు బాగానే ఉన్నాయని పేర్కొన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఆర్థిక సంస్కరణల ఫలితాలు దీర్ఘకాలంలో అందుతాయి.ఈ మూడేళ్లలో మన దేశం ప్రపంచంలోనే వేగవంతమైన వృద్ధిరేటును నమోదు చేసింది. గత కొన్ని వారాలుగా ఆర్థిక వ్యవస్థపై తరువాయి 2లో

### విద్యుత్ సరఫరా నష్టాలను

# నియంత్రిస్తున్నాం

## ఇపిడిసిఎల్ సిఎండి హెచ్.వై దొర




సదస్సును ప్రారంభిస్తున్న హెచ్.వై దొర

విశాఖపట్నం : విద్యుత్ సరఫరాలో నష్టాలను నియంత్రించడంలో సాంకేతికతను విరివిగా వినియోగిస్తున్నామని ఏపిఇపిడిసిఎల్ సిఎండి హెచ్.వై దొర అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న 'స్మార్ట్ పవర్ టెక్నాలజీస్' సదస్సు'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏడాదికి పదివేల కోట్ల టర్నోవర్ జరుపుతున్నామన్నారు. రోజుకు 60 మిలియన్ యూనిట్లు వినియోగం, 7 వేల మంది ఉద్యోగులు సేవలు అందిస్తున్నారన్నారు. విద్యుత్ సరఫరా నష్టాలలో దేశంలోనే అతితక్కువగా ఇపిడిసిఎల్ నిలచిందన్నారు. విద్యుత్ బిల్లుల వసూలుకు ప్రత్యేక యాప్, ఏటిపి యంత్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వసతులను మెరుగు పరచడానికి నిరంతరం పనిచేస్తున్నారు. విశాఖలో తొలి దశలో 720 కోట్లతో భూగర్భ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నామన్నారు. విశాఖ నగరానికి పూర్తిస్థాయిలో భూగర్భవిద్యుద్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేచడానికి రూ 3 వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. త్వరలో ఎలక్ట్రికల్ వాహనాలకు చార్జింగ్ చేసే పాయింట్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ నిరంతర తరువాయి 2లో



## రాష్ట్రపతి రామ్‌నాథ్‌తో ఆఫ్ఘన్ అధ్యక్షుడు భేటీ

న్యూఢిల్లీ : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు అష్రఫ్ గనీ భేటీ అయ్యారు. దేశ పర్యటనలో భాగంగా అష్రఫ్ గనీ.. మంగళవారం ఉదయం 8 గంటలకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.

అనంతరం నేరుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన గనీ.. రామ్‌నాథ్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఇక ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మా స్వరాజ్‌తో ఆఫ్ఘన్ అధ్యక్షుడు సమావేశం కానున్నారు.

ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ సమస్యలతో పాటు ఉగ్రవాద సమస్యపై చర్చించనున్నారు.

### అభ్యుదయ రైతు-ఆకర్షణీయ సేద్యంపై

# అగ్రి హాకథాన్ సదస్సు

## వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్



విశాఖపట్నం: అభ్యుదయ రైతు - ఆకర్షణీయ సేద్యం అనే టాగ్ లైన్‌తో వచ్చే నెల 15, 16, 17 తేదీలలో విశాఖలో అగ్రి హాకథాన్ సదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన జిల్లా కలెక్టరు కార్యాలయంలో సదస్సు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధికార్లతోను సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు టాగ్‌లైన్‌ను ముఖ్యమంత్రి స్వయంగా తెల్పారని, వ్యవసాయ రంగానికి సంబంధించి భారీ స్థాయిలో ఇటువంటి సదస్సు నిర్వహించడం నవ్యాంధ్రలో నిర్వహించడం ప్రథమమని, అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. మూడు రోజుల పాటు జరిపే ఈ సదస్సులో 15వ తేదీ సాయంత్రం సదస్సు ప్రారంభమవుతుందని, ఈ సదస్సుకు మన దేశ ఉపాధ్యక్షుడు గాని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గాని హాజరవడానికి అవకాశముందని మన ముఖ్యమంత్రి కూడా హాజరవుతారని తెలిపారు. 16వ తేదీ ముగింపు రోజున బిల్ గేట్స్, మన ముఖ్యమంత్రి హాజరవుతారని తరువాయి 2లో

### ఈ కారణంగానే

# మోదీకి ప్రజాదరణ

- 41 నెలల్లో ఎన్ని ప్రసంగాలిచ్చారంటే...
- ప్రతీ మూడు రోజులకు కనీసం 2 ప్రసంగాలు



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిత్వం ఆయన ప్రసంగాల్లో వ్యక్తమవుతుంటుంది. ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తరువాత ఆయన ప్రతీ నెలా 19 చొప్పున ప్రసంగాలిచ్చారు.

మే 26, 2014లో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినది మొదలు ప్రతీ మూడు రోజులకు కనీసం 2 ప్రసంగాలిస్తూ వచ్చారు. ఈ కారణంగానే మోదీ ప్రజాదరణ చూరగొన్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రధాని పదవి చేపట్టాక మోదీ మొత్తం 775 బహిరంగ సభల్లో మాట్లాడారు. మోదీ ప్రసంగం కనీసం 30 నిమిషాల పాటు కొనసాగుతుంది.

2015లో ప్రధాని ఏకంగా 264 ప్రసంగాలిచ్చారు. కాగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన 10 సంవత్సరాల పరిపాలనా కాలంలో మొత్తం 1401 ప్రసంగాలందించారు.




### 7 లక్షల కోట్లతో

# హైవేల అభివృద్ధి

న్యూఢిల్లీ: 7 లక్షల కోట్ల హైవే ప్రాజెక్ట్‌లకు మంగళవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో ప్రతిష్టాత్మక భారత్‌మాల ప్రాజెక్ట్ కూడా ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా దేశవ్యాప్తంగా తొలి దశలో 20 వేల కిలోమీటర్ల తరువాయి 2లో

## టేకిట్ ఈజీ




అపోజిషన్ పార్టీలకి తలనొప్పిగా ఉండేవాడు...
పార్టీ మారి ఇప్పుడు మనకి తలనొప్పిగా తయారయ్యాడు !

# నవంబర్ 8న బ్లాక్ డే

## నోట్ల రద్దుకు నిరసనగా నిర్ణయం

న్యూఢిల్లీ: పెద్ద నోట్లను రద్దు చేసి ఏడాది సమీపిస్తున్నది. ఈ నేపథ్యంలో నవంబర్ 8వ తేదీన ప్రతిపక్షాలు బ్లాక్‌డే నిర్వహించనున్నాయి. పాత 500, వెయ్యి రూపాయల నోట్లను గత ఏడాది నవంబర్ 8వ తేదీన రద్దు చేస్తూ ప్రధాని మోదీ ప్రటకన చేశారు.

ప్రధాని ప్రకటనకు నిరసనగా వచ్చే నెల 8వ తేదీన నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు రాజ్యసభ ప్రతిపక్ష నేత గులామ్ నబీ ఆజాద్ తెలిపారు. అన్ని విపక్ష పార్టీలతో కలిసి ఈ ఆందోళన చేపట్టనున్నారు. చాలా తొందరపాటుగా ప్రభుత్వం నోట్ల రద్దు నిర్ణయాన్ని తీసుకున్నదని, ఒక్క నెలలోనే తాము తీసుకున్న నిర్ణయాన్ని 135 సార్లు మార్చినట్లు ఆజాద్ ఆరోపించారు. జేడీయూ, సీపీఐ, డీఎంకే, బీఎస్పీ, తృణమూల్ పార్టీలు బ్లాక్‌డేకు మద్దతు తెలిపాయి.

### యం.వి.పి సెక్టర్-9

## సమస్యల పరిష్కారానికి చర్యలు



విశాఖ సిటీ: యం.వి.పి సెక్టర్-9 సమ్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరినరాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా మంగళవారం ఆయన యం.వి.పి సెక్టర్ 9 లో పర్యటించి పలు సూచనలు చేశారు. డి.ఆర్.డి.ఏ కాలనీ ప్రక్కవీధిలో పర్యటించారు. వీధులను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఖాళీ స్థలాలను డంపింగ్ యార్డులుగా మార్చడం మంచిదికాదని, వాటిని శుభ్రం చేసి జరిమాన విధించాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసు స్టేషనులను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయండి



విజయనగరం: స్థానిక జిల్లాలో వివిధ పోలీసు స్టేషనులలో రిసెప్షనిస్టులుగా పనిచేస్తున్న కానిస్టేబుళ్ళకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారంనాడు డిపిఓ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి.పాలరాజు ముఖ్య అతిధిగా హాజరై, రిసెప్షన్ కానిస్టేబుళ్ళను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణంగా న్యాయం పొందలేని వారు, పేదవారు, బాధితులు మాత్రమే పోలీసు స్టేషనులను ఆశ్రయిస్తారన్నారు. పోలీసు స్టేషనులను ఆశ్రయించే బాధితులను సావధానంగా ఆహ్వానించి, కూర్చోబెట్టి, వారికి మంచినీళ్ళు ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారులు కొంతసేపు సేదతీరిన తరువాత వారు ఎందుకు పోలీసు స్టేషనును ఆశ్రయించాల్సి వచ్చిందో తెలుసుకోవాలని, వారు చెప్పే ఫిర్యాదు అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, వారు చెప్పే అన్ని విషయాలను ఓపికతో, సావధానంగా వినాలన్నారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదును రిపోర్టు మూలంగా ఇస్తే స్వీకరించాలని, లేనిచో రిసెప్షన్ కానిస్టేబుళ్ళే వారి స్టేటుమెంటును నమోదు చెయ్యాలన్నారు. ఫిర్యాదును స్వీకరించిన తరువాత రిజిస్టరులో తప్పని సరిగా నమోదు చెయ్యాలని, ఫిర్యాదుదారునికి వారి ఫిర్యాదును స్వీకరించినట్లుగా రశీదును విధిగా ఇవ్వాలన్నారు. రశీదు ఇవ్వడంలో రిసెప్షన్ కానిస్టేబుళ్ళు ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని, స్టేషను హౌస్ ఆఫీసరు అనుమతి లేకుండానే ఫిర్యాదుదారులకు రశీదులను సకాంలో ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారులతో ఎట్టి పరిస్థితుల్లోను దురుసుగా ప్రవర్తించవద్దన్నారు. పోలీసు స్టేషనులో ఫిర్యాదును ఎఫ్.ఐ.ఆర్‌గా నమోదు చేసి, కోర్టులో విచారణ చేపట్టి, తీర్పు వెలువడేంత వరకు ప్రభుత్వం పోలీసుల జీతాలు ఇతరత్రా అవసరాల నిమిత్తం సుమారు రూ.35 వేలు ఖర్చు చేస్తుందన్నారు. వివిధ పోలీసు స్టేషనులలో రిసెప్షన్‌ల పోలీసు స్టేషనుల పనితీరును జిల్లా ఎస్పీ శిక్షణకు వచ్చిన రిసెప్షన్ కానిస్టేబుళ్ళుగా వ్యవహరిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ మాట్లాడుతూ విధి నిర్వహణలో రిసెప్షన్ కానిస్టేబుళ్ళకు ఏమోనా సందేహాలుంట ఎప్పుడైనా తమను సంప్రందించ వచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరమణ మరియు వివిధ పోలీసు స్టేషనులలో రిసెప్షనిస్టులుగా పనిచేయుచున్న మహిళా, పురుష కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## విశాఖ వాలీ పాఠశాల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్ కోసం అడహాక్ కమిటీ ఏర్పాటు : జయకృష్ణ పట్నాయక్



విశాఖపట్నం : విశాఖ వాలీ పాఠశాల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో అడహాక్ కమిటీని ఏర్పాటు చేసినట్టు న్యాయవాది వెంకట్ జయకృష్ణ పట్నాయక్ చెప్పారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో జయకృష్ణ మాట్లాడుతూ విశాఖ వాలీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని దీనిలో భాగంగా ముందుగా అడహాక్ కమిటీన ఏర్పాటు చేశామని వివరించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణీలో డిఆర్వోకి వినతిపత్రం సమర్పించగా పాఠశాలకు పంపుతామని చెప్పారన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వల్లీశ్వర్‌నాథ్ దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకు వెళ్లినట్టు చెప్పారు. సిబిఎస్ఇ రూల్స్, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 ప్రకారం పేరెంట్స్ కమిటీ లేదా స్కూల్ మేనేజమెంట్ కమిటీ వుండాలని స్కూల్ మేనేజమెంట్ కమిటీలో 21 మంది వుండాలని అయితే ఇప్పటి వరకు కమిటీ వుందా లేదా అన్నది తమకు సమాచారం లేదన్నారు.

ఇప్పటి వరకు పాఠశాలలో పేరెంట్స్ కమిటీ లేదన్నారు. 2016లో అప్పటి జిల్లా కలెక్టర్ యువరాజు అధ్యక్షతన పాఠశాలలో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయాలనీ ఒక తీర్మానం చేసి మినిట్స్ పుస్తకంలో రాయడం జరిగిందన్నారు. పేరెంట్స్ కమిటీలో చేరాలనుకునే విద్యార్థుల తల్లిదండ్రులు వారి వివరాలను సలహాలను సూచనలను 8367771939 నెంబర్‌కు తెలియచేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్, ఎల్ శ్రీనివాసరావు, డి.శిరీషా తదితర్లు పాల్గొన్నారు.

# ఏయూలో గోడపత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం : స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగముగా మంగళవారం ఆంధ్ర యూనివర్సిటీ లో గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది, సమాఖ్య ఆంధ్ర జె ఏ సి నాయకులు, బిజెపి యువమోర్చ సభ్యులు ఆడారి కిషోర్ కుమార్ ఆధ్వర్యములో జరుగు తున్న స్వచ్ఛ భారత్ 254 వ కార్యక్రమం జయప్రదం కావాలని గోడ పత్రికను ఆంధ్ర యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య జి. నాగేశ్వరరావు గారు చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమములో ప్రముఖ గాయకుడు, గజల్స్ శ్రీనివాసు, రిజిస్ట్రార్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజు,ఆంధ్ర యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణ సభ్యులు పీతల అమరేంద్ర, బండారి దేముడు, తిత్తి సాయి బలరాం,జె. నాగేశ్వరరావు, యస్.రామారావు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భముగా ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లు మాట్లాడుతూ ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ -స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగముగా పర్యావరణం తో బాటుగా పరిసర ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జనలు నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉండడం వలన ప్రజలలో కూడా చైతన్యము వచ్చి స్వచ్ఛ శుభ్రత ఆచరించడం పాటించడం హర్షణీయమని అన్నారు, గజల్స్ శ్రీనివాసు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కోసం నన్ను బ్రాండ్ అంబాసడర్ నియమించడం జరిగిందని,దీనిలో భాగముగా నేడు ఆంధ్ర యూనివర్సిటీ కి సందర్శించడం రావడం, ఏ యు పరిసరాలు పరిశుభ్రత గా ఆహ్లాదకరంగా వున్నవి అని అన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తాం

## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రకటించారు. విశాఖ దక్షిణం, 25వవార్డు, ఎంవిడిఎం పాఠశాలలు సమీపంలో మంగళవారం పేద ప్రజల కోసం ప్రత్యేక ప్రజా దర్బార్ నిర్వహించారు. పేదలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గృహాలకు దరఖాస్తు చేసుకున్నామని, కానీ ఇంతవరకు ప్రభుత్వం గృహాలు ఇవ్వలేదని పలువురు మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ గృహాలు అందిస్తుందని తెలిపారు. ఆన్‌లైన్లోనే దర ఖాస్తులు స్వీకరించడం జరిగిందని, స్వంత ఇల్లు వున్నవారు, ఆస్తులు వున్నవారు దరఖాస్తు చేసినా వారికి ప్రభుత్వ గృహాలు మంజూరు కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. పేద ప్రజలకు గృహాలందించడం కోసం మధుర వాడలో 32 ఎకరాలు పరిశీలించా మన్నారు. అర్హులైన పేదలకు అక్కడ గృహాలు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం, రహీంతుల్లా, హనీఫ్, బలరాం, బుచ్చా రామురెడ్డి, దొడ్డి బాపూ ఆనంద్, జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను అక్రమంగా అరెస్టు అన్యాయం

కొయ్యూరు : అమాయక గిరిజనులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యామని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.సూరిబాబు, సిఐటియు నాయకులు వై.అప్పలనాయుడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులు ధ్వంసం చేసిన ప్రభుత్వ ఆస్తులను సంబంధం లేని అమాయక గిరిజనులు అరెస్టు చేయడం అన్యాయమన్నారు.

# పన్ను బకాయిలు చెల్లించాలి

భీమునిపట్నం: జోనల్‌లో ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని గృహ యజమానులు ఆస్తులను చట్ట ప్రకారం జప్తు చేస్తామని జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు హెచ్చరించారు. ఈ ఏడాది ద్వితియార్థం పన్నులు నవంబర్ 30వ తేదీలోగా చెల్లించకపోతే రెండుశాతం అపరాధ రుసుం కట్టాల్సి ఉంటుందన్నారు. కుళాయి పన్ను ఖాళీ జాగాల పన్నుల సకాలంలో చెల్లించాలన్నారు. పన్ను బకాయిలు చెల్లించి జివియంసి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని సన్యాసినాయుడు కోరారు.


## ఈనెల 27నుంచి అన్న సమారాధన


భీమునిపట్నం: భీమిలికి చెందిన శ్రీ వీరాంజనేయ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప ధ్యాన మందిరంలో ఈనెల 27వతేదీ నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు 45 రోజుల పాటు వివిధ మాలలు వేసే దీక్షాపరులకు మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం దాతల సహాయంతో విజయవంతంగా చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భీమిలి పరిసర ప్రాంతాల్లో అయ్యప్ప, భవానీ తదితర మాలలు వేసుకునే దీక్షాపరులు పై తేదీలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల మధ్య జరిగే నారాయణ సేవలో పాల్గొనాలని నిర్వాహకులు అన్నారు.

## భీమిలిలో ఉద్యానవనంశాఖ అధికారులు

భీమునిపట్నం: జోన్‌లో చిన్నబజార్‌లో వున్న జమ్మి చెరువు పార్కును ఉద్యానవనం శాఖ అధికారులు పరిశీలించారు. దీనిని 10 లక్షలతో మౌలిక వసతులతో కల్పించి అభివృద్ధి చేస్తామని, చుట్టు వున్న ప్రహరీ గోడను పెంచడం, జమ్మి చెరువులో బోట్ షికారు, పార్కులో పాడైన ఆట వస్తువులను తొలగించి కొత్త వాటిని అమరుస్తామని అధికారులు తెలిపారు. దీంతో పాటు బీచ్ పార్క్, డంపింగ్ యార్డును అధికారులు దామోదర్, మెహర్‌బాబా, పివివిఎస్.ప్రసాద్ పరిశీలించారు. భీమిలి జోన్ సిబ్బంది, ఎస్.శంకర్, డిపి నాయకులు, డక్కన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిశుని దర్శించుకున్న కేంద్ర అధికారులు





సింహాచలం : సింహగిరిపై కొలువైఉన్న వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని కేంద్ర కనీస వేతనాల సలహా సంఘ అధ్యక్షులు ఏ గోవర్ధన్, కేంద్ర ప్రాంతీయ లేబర్ కమిషనర్ ఎస్ కె మిశ్రా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం సహాయ కార్యనిర్వహణాధికారి ఎంవీకే ఆచార్యులు వేసి ఘన స్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. వేదనాదాల నడుమ బెడాప్రదక్షణ చేసారు. స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.



**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్రంలోనూ నిర్వహించబడుచున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా భీమిలి జోన్‌లో 17,18 వార్డులలో పర్యటించి టీడీపీ నాయకులు సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ఇళ్ళను సందర్శించారు. భీమిలి ఇన్‌ఛార్జ్ సి.హెచ్.విజయబాబు, భీమిలి టౌన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, పి.యోగి, కె.అప్పన, గిడుతూరి శ్రీనువాసరావు, ఎ.అప్పలనాయుడు, కె.అప్పలనాయడు, ఎమ్.సంజీవ్, డి.వెంకటేశ్, సూర్యనారాయణ, కె.ఎస్. ఆర్.కె.రావు తదితరులు పాల్గొన్నారు.**

**మొదటి పేజీ తరువాయి**

## జీఎస్‌టీ రిటర్న్‌లపై జరిమానా రద్దు

51.37లక్షలు, సెప్టెంబర్ నెలకుగానూ 42లక్షలకు పైగా రిటర్న్లు దాఖలయ్యాయి. జులైలో వచ్చిన వాటిలో కేవలం 33.98లక్షలు మాత్రమే గడువులోగా దాఖలయ్యాయి. ఆగస్టు నెలలో కూడా 28.46లక్షల రిటర్న్లు మాత్రమే గడువులోగా వచ్చాయి. ఒక నెల జీఎస్‌టీ రిటర్న్లను ఆ తర్వాత నెల 20వ తేదీలోగా దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత దాఖలు చేసే వారు కేంద్రం విధించే జీఎస్‌టీపై రోజుకు రూ.100, రాష్ట్రం విధించే జీఎస్‌టీపై రోజుకు రూ.100 చొప్పున జరిమానా కట్టాల్సి ఉంటుంది.

## 7 లక్షల కోట్లతో హైవేల అభివృద్ధి

మేర కొత్త హైవేలను నిర్మిస్తామని ఈ మధ్యే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించిన విషయం తెలిసిందే. వచ్చే ఐదేళ్లలో ఈ భారత్‌మాల ప్రాజెక్ట్‌తోపాటు 80 వేల కిలోమీటర్ల హైవేల అభివృద్ధికి రూ.7 లక్షల మేర ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. భారత్‌మాల ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే డీపీఆర్‌లు కూడా సిద్ధం చేస్తున్నట్లు గడ్కరీ తెలిపారు. ఎన్‌హెచ్‌డీపీ ప్రాజెక్ట్‌లో భాగంగా గతంలో 50 వేల కిలోమీటర్ల హైవేల నిర్మాణం జరగగా.. ఇప్పుడు భారత్‌మాల పేరుతో రెండో అతిపెద్ద హైవే నిర్మాణ ప్రాజెక్ట్‌కు కేంద్రం శ్రీకారం చుట్టబోతున్నది. సరకు రవాణా కోసం ఉద్దేశించిన ఎకనమిక్ కారిడార్‌ల అభివృద్ధి కూడా ఈ హైవేల ప్రాజెక్ట్ కిందికే వస్తుందని సీనియర్ ప్రభుత్వ అధికారి వెల్లడించారు. 21 వేల కిలోమీటర్ల మేర ఎకనమిక్ కారిడార్లను నిర్మించాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ముంబై-కొచ్చి-కన్యాకుమారి, బెంగళూరు-మంగళూరు, హైదరాబాద్-పనజీ, సంబల్‌పూర్-రాంచీ కారిడార్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. భారత్‌మాల ప్రాజెక్ట్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 44 ఎకనమిక్ కారిడార్లను గుర్తించారు.

## విద్యుత్ సరఫరా నష్టాలను నియంత్రిస్తున్నాం




విద్యుత్ సరఫరా చేసే విధంగా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. తద్వారా పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పవనవిద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయాలని సూచించారు. విపత్తులు అనేక సవాళ్లను విసురుతున్నాయని, వీటినుంచి అనేక అంశాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువతను, సాంకేతికతలను మేళవిస్తూ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ స్మార్ట్ టెక్నాలజీని వినియోగించాలన్నారు. ఇటువంటి సదస్సులు నిపుణులకు ఒకే చోటికి తీసుకువస్తాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సదస్సు కన్వీనర్ ఆచార్య కె.రమా సుధ, బిఓస్ చైర్మన్ ఆచార్య కె.శివ క్రిష్ణారావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆచార్య కె.రాంజి, జ్యోత్స్న, విభాగ ఆచార్యులు, ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యుదయ రైతు-ఆకర్షణీయ సేద్యంపై అగ్రి హాకథాన్ సదస్సు

తెలిపారు. 16వ తేదీ, 17వ తేదీలలో వివిధ అంశాలపై వర్క్‌షాప్స్ నిర్వహించనున్నామని అన్నారు. వ్యవసాయ రంగంలో ఆదునిక, సాంకేతిక, ఐటి పద్ధతుల సమన్వయంతో చేపట్టే పద్ధతులపై మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎగ్జిబిషన్‌ను వినూత్న స్థాయిలో నిర్వహించాలన్నారు. 1500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. వీరుగాక 13 జిల్లాల నుండ 300 మంది విద్యార్థులు, 500 మంది వరకు రైతులు ఈ సదస్సుకు హాజరు కానున్నారని రాజశేఖర్ తెలిపారు. వారికి వసతి, భోజన సదుపాయం కల్పించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. విఐపిల రాక వారి వసతి, ఇతరుల వసతి, సదస్సు నిర్వహణ ఇత్యాది అంశాలపై కమిటీలను వేసి, అధికారులకు బాధ్యతలను అప్పగించి సదస్సు విజయవంతం చేయడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎపిఐఐసి గ్రౌండ్స్‌లో నిర్వహించే ఈ సదస్సు నిర్వహణ బాధ్యతలు సిఐఐకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బిల్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ ఈ సదస్సుకు ఆతిథ్యమిస్తుండగా నాలెడ్జి పార్టనర్‌గా దాల్ బర్గ్ వ్యవహరిస్తున్నారు.

సదస్సుకు వచ్చిన జాతీయ అంతర్జాతీయ ప్రతినిధులకు విశాఖలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నారు. ఈ బాధ్యతలను పర్యాటక శాఖ అధికార్లకు అప్పగించారు. బందోబస్తు ఏర్పాట్లను, అతిధులకు రక్షణ అంశాలను డిసిపి ఫకీరప్ప వివరించారు. ఈ సమావేశంలో ఏపిఐఐసి అదనపు ఇడి మహేశ్వర రెడ్డి, జివిఎంసి కమిషనర్ హరినారాయణ్, జిల్లా అధికార్లు, నగరానికి చెందిన వివిధ హెూటళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాహక్కుల పరిరక్షణకు పోరాడుతాం

## ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్




విశాఖ సిటీ : మనిషికి జన్మ హక్కుగా నిలిచిన స్వచ్ఛమైన గాలి, తాగునీరు, కలుషితమైపోతున్నాయని ఏపీ మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మనుషులకు కనిపించిన ప్రాథమిక హక్కులను అవినీతి పరులు, దోపిడీదారులు ఆటంకం కల్గిస్తున్నారన్నారు. అంటరానితనం, కుల వివక్షత నేటి ఆధునిక యుగంలో మానవ సమాజానికి పెను సవాల్‌గా మారుతున్నాయి. నేటికీ గిరిజన తండాల్లో పసిపిల్లలు అమ్మకం జరగడం చాలా బాధాకరంమన్నారు. స్వేచ్ఛా సమానత్వానికీ ఆటంకం కలిగినపుడు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తరపున పోరాటాలు చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని సునీల్ కుమార్ పేర్కొన్నారు. ప్రతీ మనిషికీ స్వేచ్ఛగా జీవించేందుకు అనేక హక్కులను కలిగి ఉన్నాడని వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. బాల్యం నుంచి మరణించే వరకూ కలిగి ఉన్న రాజ్యాంగం రూపొందించిన హక్కులు కొందరు వ్యక్తులద్వారా నష్టం జరుగుతోందని వాపోయారు. బాధితులకు సమగ్ర న్యాయమందించడమే మా ముందున్న ప్రథమ కర్తవ్యమని , బాలలు, పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఈ హక్కును కోల్పోతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు అందరకీ సమానంగా పంచడమే ధ్యేయంగా పని చేస్తున్న మమ్మల్ని నక్సలైట్లుగా ముద్రవేసి సమాజంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. మానవ హక్కులపై విరివిగా చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగిస్తామన్నారు.

### నిస్సహాయస్థితిలోనున్న మహిళపై

# అత్యాచారం సమాజానికి సిగ్గుచేటు

– భాజపా సిటీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి



గాజువాక: నిస్సాహాయస్థితిలో నున్న మహిళపై ఓ యువకుడు అత్యాచారానికి ఒడిగట్టడం సమాజానికి సిగ్గుచేటని భాజపా సిటీ మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమకుమారి ఆందోళన వ్యక్తం చేసారు.

మంగళవారం ఆమె ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని పోర్టు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన నాల్గవ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తాటిచెట్లపాలెం సమీపంలో నిస్సాహాయత మహిళపై శివ అనే 24సం. యువకుడు మద్యం మత్తులో రేప్ చేయడం దారుణమని ఆందోళన వ్యక్తంచేసారు. ఈ విషయాన్ని అటో డ్రైవర్ చూసి మానవతా దృక్పదంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం అభినందనీయమని, తక్షణమే పోలీసులు స్పందించి ఆమె ఆసుపత్రికి తీసుకెళ్ళడం పోలీసులు తీసుకున్న బాధ్యతాయుతమైన చర్య అని, నిందుతుని అరెస్టుచేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ విషయంలో ఆటోడ్రైవర్, పోలీసులు చూపించిన బాధ్యతాయుతమైన చర్యలను ప్రతీ ఒక్కరూ అభినందించాలని అన్నారు.

ఇటువంటివి పునరావృతం కాకుండా పోలీసులు, ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని, నిందుతుని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రేమకుమారి వెంట దుర్గాబాయ్, లలిత, రుక్కుబాయ్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# అక్టోబరు 31 లోగా వ్యక్తిగత మరుగుదొడ్లకు దరఖాస్తులు

- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : జివియంసి పరిధిలోని అన్ని జోన్లకు చెందిన వ్యక్తుల నుండి వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టడానికి అక్టోబరు 31 లోగా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను కమిషనర్ హరినరాయణన్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 నిబంధనలు, అమలుపై మంగళవారం ఆయన సమీక్షాసమావేశం నిర్వహించారు.

ఈ సందర్భమగా వివిధ అంశాలను కూలంకషంగా సమీక్షించారు. ఇప్పటివరకు 13822 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. నూతనంగా అర్హులైన వారు 1113 మంది వ్యక్తిగత మరుగుదొడ్లకు దరఖాస్తు చేసుకోన్నట్లు వివరించారు. ఇంకను అవసరమైన వ్యక్తులు మరుగుదొడ్లకు దరఖాస్తు చేసుకోడానికి అక్టోబరు 31వ తేదీ గా పేర్కొన్నారు. అదేవిధంగా నగరంలోని అన్ని కమ్యూనిటీ / పబ్లిక్ మరుగుదొడ్లను రిట్రోఫిటింగ్ చేయాలని సూచించారు.

### జిల్లా పోలీసు కార్యాలయంలో

# నెలవారీ నేర సమీక్షా సమావేశం



విశాఖపట్నం: జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌శర్మ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. నక్కపల్లి సర్కిల్ పోలీసుస్టేషన్ కేసులను ప్రత్యక్షంగా సమీక్ష చేశారు. హైవే మోబైల్స్‌ల పనితీరును సంబంధిత అధికారులు పర్యవేక్షించి వాహనాలను రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ భారీ వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని, ప్రమాదాలు మరియు ట్రాఫిక్ జామ్‌లు జరగకుండా తక్షణం స్పందించాలని అన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ డిపార్టుమెంట్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకొనవలసిన తగు చర్యలపై ఈ సమావేశంలో ప్రత్యక్షంగా చర్చించారు. ఈ మధ్యన జరిగిన రోడ్డు ప్రమాదాలకు కారణాలు రోడ్డు ప్రక్కన ఉన్న తుప్పలు, సరైన లైటింగు లేకపోవడం, ఇతర కారణాలను గుర్తించారు. వాటి నివారణకు సంబంధిత డిపార్టుమెంటు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే శిరస్త్రాణం, సీటుబెల్టు ధరించని వారిపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఈ సమావేశంలో అధికారులకు జిల్లా ఎస్పి ఆదేశాలు జారీ చేశారు. గంజాయి రవాణాపై పకడ్బందీ పెంచాలని నిఘా ఏర్పాటు చేసి రవాణాను అరికట్టే విధంగా కేసులు నమోదు పెరగాలని అన్నారు. నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ అనారోగ్య కారణంతో చనిపోయిన హోంగార్డు పి.శంకరరావు కుటుంబానికి రూ.2,04,800లు చెక్కును జిల్లా ఎస్పి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు జి.శ్రీకాంత్, ఎన్‌జె.రాజ్ కుమార్, ఐశ్వర్య రస్తోగి, కె.వి.రమణ, ఆర్.శ్రీని వాస్, వై.వి.రమణ, ఎన్.ఎస్.ఎస్.శేఖర్, ఆర్.సీతారామ్, జి.ప్రేమ కుమార్, జిల్లా పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహననడిపిన వ్యక్తికి జైలు శిక్ష

సింధియా: మద్యం సేవించి వాహనాన్ని నడిపిన వ్యక్తికి శుక్రవారం న్యాయస్థానం రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు సౌత్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.భాస్కరరావు తెలిపారు. మంగళవారం ఇందుకు సంబందించిన వివరాలను తెలుపుతూ గాజువాక బి.సి.రోడ్డు లో నివాసం ఉంటున్న బి.రవికిరణ్ ఈ నెల 13వ తేదీన మద్యం త్రాగి వాహనాన్ని నడుపుతూ మల్కాపురం ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు.

అయితే ఆయనపై కేసు నమోదు చేయగా రెండవ స్పెషల్ యం.యం.కోర్టు రెండురోజులు జైలు శిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చిందని తెలిపారు.

# మరుగుదొడ్డు నిర్మాణమే లక్ష్యం

మాడుగుల : మండలంలో మరుగుదొడ్లు లేనివారికి 6006 మరుగుదొడ్డు నిర్మించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని మండల అభివృద్ది అధికారి డేవిడ్ రాజు తెలిపారు. మంగళవారం వీరవిల్లి అగ్రహారం గ్రామంలో స్థానిక పంచాయితీ గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణంపై పర్యవేక్షణ జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. వీరవిల్లి గ్రామంలో 210 మరుగుదొడ్లు మంజూరు కాగా ఇప్పటివరుకు 58 మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. మరుగుదొడ్డి నిర్మించడం జరిగిందన్నారు. మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేలు మంజూరు చేస్తున్నామని వీటిని రెండు విడతల కింద అందిస్తున్నామన్నారు. ప్రతీ మరుగుదొడ్లుకు రెండు గుంతలు తీయవలసి ఉందన్నారు. ఒక గుంత మాత్రమే లోతుగా తీయడం వలన భూగర్భ జలాలు కలుషితం అవుతాయన్నారు. మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు స్థలం లేనివారికి గ్రామ కంటంలో గాని, రెవిన్యూలో గాని స్థలం ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రతీ కుటుంబానికి తప్పనిసరిగా మరుగుదొడ్డు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వీటిని త్వరితగతిన పూర్తి చేయడానికి మండలంలోని అన్ని శాఖలు అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామని డేవిడ్‌రాజు తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అయ్యన్న ప్రారంభోత్సవం



నాతవరం : రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నాతవరం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు, భవనాలకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా పి.జగ్గంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సిసి రోడ్డును ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పి.జగ్గంపేట ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్, రామాలయానికి మండపము, రెండు సిసి రోడ్లు మంజూరు అయ్యాయన్నారు. త్వరలో వీటిని ప్రారంభిస్తారన్నారు. పింఛన్లు రాని వారికి జనవరిలో వచ్చేలా చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారా యణ, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, తాంవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, గొలుగొండ వైస్ ఎంపిపి సత్యసుధ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

# పరిశోధనల్లో నాణ్యతను పెంపొందించాలి

## రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు




సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు

విశాఖపట్నం : పరిశోధనల్లో నాణ్యతను పెంపొందించే దిశగా పనిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అవగాహన సదస్సు 'యూజర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఆన్ జె గేట్' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన జర్నల్స్‌లో తమ పరిశోధన పత్రాలను ప్రచురించే దిశగా పరిశోధకులు పనిచేయాలని సూచించారు. గ్రంధాలయం సేవలను వినియోగించుకుంటూ పరిశోధనలు వేగవంతం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయ గ్రంధాలయలో ఎంతో విలువైన పుస్తకాలను, తాళపత్రాలను కలిగి ఉందన్నారు. ఇక్కడ అందిస్తున్న సాంకేతిక సేవలు సైతం తమకు ఉపయుక్తంగా పరిశోధకులు నిలుపుకోవాలని సూచించారు. గ్రంధాలయం సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు మాట్లాడుతూ 150 మంది వర్సిటీ ఉద్యోగులకు సదస్సులో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ట్రైనింగ్ కన్సల్టెంట్ రవి శంకర్ మాట్లాడుతూ జె గేట్ వినియోగంపై రెండు రోజుల శిక్షణ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ఆచార్య అబ్బులు, డాక్టర్ సీతా మాణిక్యం, రవికుమార్ రాజు, రాగదీప్తి తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రశంసా పత్రాలను రిజిస్ట్రార్ ప్రధానం చేశారు. సదస్సులో గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### హెచ్‌పిసియల్‌ను సందర్శించిన

# సెంట్రల్ కనీస వేతనాల కమిటీ

సింధియా: పారిశ్రామిక ప్రాంతం హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్‌ను మంగళవారం సెంట్రల్ కనీస వేతనాల కమిటీ చైర్మన్ గోవర్ధన్ ఆద్వర్యంలో కమిటీ పలు విభాగాలను పరిశీలించారు. ముఖ్యంగా హెపిసియల్ కర్మాగారంలో తరచూ జరుగుతున్న అగ్నిప్రమాదాల దృష్ట్య కార్మికులకు సౌకర్యాల కల్పన, వేతనాల అమలు తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. కమీషన్ వెంట విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఉన్నారు. కార్మిక నాయకులను కలిసి పలు అంశాలను చర్చించారు.

ఎల్‌అండ్ టి లాంటి పలు సంస్థలు చేపడుతున్న కార్మిక వేతనాలు ఏవిధంగా ఉన్నాయనేదానిపై ఆరాతీసారు. వీటిపై పలు సూచనలను చేసారు.

హెచ్‌పిసియల్‌లో కనీసవేతనాల అమలు, తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే పలు అంశాలపై అమలుకు సూచనలు చేసారు. కమిటీ వెంట వివిధ కార్మిక శాఖల అదికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాస్‌లకు డీఆర్‌ఎం భరోసా



విశాఖపట్నం : అక్రిడిటేటెడ్ జర్నలిస్టుల రైల్వే పాస్‌లను రైల్వే శాఖ రద్దు చేస్తుందంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, బి.రమేష్‌లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ ముఖుల్ శరణ్ మాథుర్‌ను కలిసి రైల్వే పాస్‌లను రద్దు చేయరాదని, కొనసాగించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులు 50శాతం రాయితీపై రైళ్లలో ప్రయాణించే అవకాశాన్ని రైల్వేశాఖ కల్పించింది. ముఖ్యంగా జర్నలిస్టులు వార్తల సేకరణ సమయంలో ఇబ్బందులు పడకుండా ఈ అవకాశాన్ని కల్పించినట్లు డీఆర్‌ఎంకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు వివరించారు. అయితే ప్రస్తుతానికి రాయితీపై రైళ్లలో ప్రయాణించే రైల్వే పాస్‌ల రద్దు ప్రతిపాదన తనకు తెలియదని వినతిపత్రాన్ని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు న్యాయం చేస్తామని డీఆర్‌ఎం హామీ ఇచ్చారు.

### బాక్సైట్ తవ్వకాల జి.ఒ.నెం.97 రద్దు చేయకుండా

# గిరిజనులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- సిపియం -


విశాఖపట్నం : బాక్సైట్ తవ్వకాల పర్యావరణ అనుమతుల జి.వొ.నెం.97ను రద్దు చేయకుండా, బాక్సైట్‌కు సంబంధించిన జి.వోలు రద్దు చేశామని రాష్ట్ర గనులశాఖా మంత్రి సుజయ్ కృష్ణరంగారావు ప్రకటించడాన్ని సిపియం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ మైనింగ్‌తో ప్రభుత్వం వ్యాపారం చేయదలచుకోలేదని, బాక్సైట్ సంబంధించిన జిఒను రద్దు చేశామని రాష్ట్ర గనులశాఖా మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు గారు ప్రకటించారు. ఈ ప్రకటనలతో మరోసారి గిరిజనులను మోసంచేయడానికి పూనుకుంటున్నారు. తమ ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన బాక్సైట్ తవ్వకాల జి.ఒ.నెం.97ను ఎందుకు రద్దు చేయలేదో గిరిజన ప్రజలకు సమాధానం చెప్పాలి? బాక్సైట్ తవ్వకాల వల్ల గిరిజన, ఉత్తరాంధ్ర ప్రజల మనుగడకే తీవ్రమైన ముప్పు జరుగుతందని పర్యావరణ శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. బాక్సైట్ విష ఖనిజం. దీనివల్ల సాగు,తాగు నీటికి తీవ్ర యిబ్బందులు వస్తాయి. ఇలాంటి విష ఖనిజం తవ్వకం వల్ల పర్యావరణంపై ప్రభావం చూపుతుంది. అందుకే దీనిని గిరిజనులు ప్రతిఘటిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర పర్యావరణ అనుమతులు, జి.ఒ.నెం.97ను ఆగమేఘాల మీద తీసుకొచ్చింది. దీనిపై అన్ని రాజకీయ పక్షాలు, గిరిజనులు పోరాట ఫలితంగా దానిని తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

నేడు ఆ జి.వో 97ను రద్దు చేయకుండా బాక్సైట్ సంబంధించిన జివోలు రద్దు చేశామని చెప్పడం దుర్మార్గం. గత ఒప్పందాలు తప్పుడు ఒప్పందాలు అని కాగ్ నివేదికే ఆధారాలతో సహా స్పష్టం చేసింది. ఆ ఒప్పందాలను రద్దుచేయమని కూడా సిఫార్సుచేసింది. దీనివల్ల ప్రజల సొమ్ము లూటీ అయ్యిందని కూడా కాగ్ నివేదిక పేర్కొన్నది. అందువల్ల పాత ఒప్పందాలను ఇప్పుడు ప్రభుత్వం రద్దు చేసి బాక్సైట్ జీవోలన్నీ రద్దుచేసినట్లు ప్రకటించి గిరిజనులను మోసం చేస్తున్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కపటనాటకాన్ని కట్టిపెట్టి వెంటనే బాక్సైట్ తవ్వకాల జి.వో.నెం.97తో పాటు బాక్సైట్‌కు సంబంధించి అన్ని రకాల ఒప్పందాలను, జి.వోలను రద్దు చేయాలని సిపియం డిమాండ్ చేస్తుంది.

# బల్క్ వేస్ట్ జనరేటర్స్, ఆర్‌డబ్ల్యుఏలుకు కంపోస్ట్ యంత్రాలు తప్పనిసరి



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని బల్క్ వేస్ట్ జనరేటర్స్, ఆర్.డబ్ల్యు.ఏలు కు కంపోస్ట్ యంత్రాలు తప్పనిసరని కమిషనర్ హరినరాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం అధికారులతో 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు, అమలుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోర్స్ సెగ్రిగేషన్, ఆన్‌సైట్ కంపోస్టింగ్ కు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. డిశంబరు 1 నాటికి బల్క్ వేస్ట్ జనరెటర్స్, ఆర్.డబ్ల్యు.ఏ లు కంపోస్ట్ యంత్రాలను సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. అదేవిదంగా తడి-పొడి చెత్త సేకరణ -విభజనకు ప్రతి ఒక్కరు సహకరించి స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని పేర్కొన్నారు. డిశంబరు 1 నాటికి కంపోస్ట్ యంత్రాలు సమకూర్చుకోని బల్క్ వేస్ట్ జనరెటర్స్‌కు నోటీసులు జారీ చేసి నిబంధనలననుసరించి జరిమాన విధించాలని ఆదేశించారు. పరిశుభ్రత, ప్రజారోగ్యం, సంక్షేమం లక్ష్యంగా స్వచ్ఛ విశాఖ సాధించడంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్.మూర్తి, యస్.యస్.వర్మ, డి.సి.ఆర్ వి.రవీంధ్ర, యస్.ఇలు వినయ్‌కుమార్, శివరామరాజు, అందరు జోనల్ కమిషనర్లు, ఇ.ఇలు, ఏ.యం.ఓ.హెచ్‌లు పాల్గోన్నారు.

సమావేశానికి సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, అధ్యక్షతవహించి స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యాలను గురించి వివరించారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రగతిబాటకు దిక్సూచి జౌళి పార్క్

చరిత్రాత్మకమైన వరంగల్- హనుమకొండ సమీపంలో శాయంపేట గ్రామ పరిధిలో వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన జౌళి పార్క్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన ఘట్టం తెలంగాణ ప్రగతి బాటకు మరో దిక్సూచిగా నిలుస్తుంది. ఒకప్పుడు అజంజాహీ మిల్లు వరంగల్‌కు గర్వకారణంగా ఉండేది. వేలాదిమందికి ఉపాధి కల్పించేది. పరాయి పాలన చీకట్లు కమ్ముకొనకపోతే, అజంజాహీ మిల్లు పునాదిగా ఈ ప్రాంతం వస్త్ర పరిశ్రమతో కళకళలాడేది. కానీ వలస పాలకుల దుర్నీతి కారణంగా ప్రఖ్యాతిగాంచిన అజంజాహీ మిల్లు మూతపడి తెలంగాణ బిడ్డలు సూరత్, షోలాపూర్, భీవండిలకు వలసవెళ్ళారు. తెలంగాణ వస్తే మళ్ళా తమ గడ్డకు చేరుకుంటామని ముడుపు కట్టుకొని ఎదురుచూస్తున్నారు. వలస కార్మికుల స్వప్నం నెరవేర్చడానికి ముఖ్యమంత్రి దృఢదీక్షతో ప్రపంచ వస్త్ర పరిశ్రమ రంగంలోనే మణిమకుటం వంటి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు రూపకల్పన చేయడం హర్షణీయం. నూలుపోగు మొదలుకొని సిద్ధదుస్తుల వరకు సమస్త వస్త్ర సామాగ్రికి ఈ కాకతీయ జౌళి పార్క్ నిలయం కాబోతున్నదని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బృహత్‌ప్రణాళికలను బట్టి స్పష్టమవుతున్నది. కాకతీయ జౌళిపార్క్ శంకుస్థాపన వలస పాలకుల మాదిరిగా హడావుడిగా చేసినది కాదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇక్కడ వస్త్రనగరిని నిర్మించడానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. అన్ని హంగులూ పూర్తి చేసుకుంటున్న క్రమంలోనే ఈ శంకుస్థాపన జరిగిం ది. అతివేగంగా ఉత్పత్తి ప్రారంభించడానికి సన్నాహాలు సాగుతున్నాయి. శంకుస్థాపన రోజే 22 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం ఇందుకు ఉదాహరణ. అవిభక్త వరంగల్ జిల్లా, సమీప జిల్లాల్లో పత్తి సాగు ఎక్కువ. కానీ దీన్ని వస్త్ర రూపంలోకి తెచ్చి, రైతులకు లాభం, నేతన్నలకు ఉపాధి కల్పించాలనే ప్రయత్నం ఏనాడూ జరుగలేదు. తెలంగాణ రైతన్నలు పండించిన పత్తి విదేశాల్లో జిగేలుమంటూ సిరులు కురిపిస్తుంటే, ఇక్కడి బిడ్డలు వలస పోవలసి వచ్చింది. ఇప్పుడు తెలంగాణలో వ్యవసాయాన్ని పరిశ్రమలను అనుసంధానం చేసి స్థానికులకు ఉపాధి కల్పించి, రాష్ట్రా న్ని సంపద్వంతం చేసే ప్రయత్నమే ఈ జౌళి పార్కు. వరంగల్ మహానగరం తెలంగాణ జన హృద యం. తెలంగాణ సమాజానికి సాంస్కృతిక రాజధాని. ఈ ప్రాంతం అనేక మంది కవులు, కళాకారులకు విద్యావిజ్ఞాన వేత్తలకు, రాజకీయ దురంధరులకు జన్మనిచ్చింది. కానీ ఈ చరిత్రాత్మక నగరం కూడా వలస పాలకుల వివక్షకు గురి కావడం విషా దం. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ అభివృద్ధికి ఓరుగల్లు ప్రగతి ఇరుసు వంటిదని ముఖ్యమంత్రి గుర్తించారు. అందుకే ఈ చరిత్రాత్మక నగర సర్వతోముఖాభివృద్ధిపై శ్రద్ధ వహించారు. కాకతీ య జౌళి పార్కుతో పాటే ఔటర్ రింగ్‌రోడ్డుకు, కాజీపేట్ సమాంతర వంతెనకు, ఐటీపార్క్ రెండవ దశకు శంకుస్థాపన చేశారు. ఓరుగల్లును వ్యవసాయ, పారిశ్రామిక, విద్యా కేంద్రంగా వృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కాళేశ్వరం నుంచి నీటి సరఫరా చేసి దూప తీరుస్తామని కూడా చెప్పారు. హైదరాబాద్ నగరం ఆధునిక హంగులను సంతరించుకునే క్రమంలో వలస పాలకులు తగిన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించలేదు. పాలకవర్గానికి చెందిన వారి రియల్ ఎస్టేట్ వ్యాపారం చుట్టూ హైదరాబాద్ నగర అభివృద్ధి అల్లుకుపోవడం తో, ప్రజలు తగిన వసతులు లేక గిలగిలలాడి పోతున్నారు. వాన చుక్కలు పడితే వరదలు ముంచే దుస్థితి ఏర్పడ్డది. అందుకే ముఖ్యమంత్రి హైదరాబాద్ అనుభవాన్ని గుర్తు చేస్తూ, వరంగల్ నగరాన్ని శాస్త్రీయ పద్ధతిలో తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఈ అభివృద్ధి ప్రణాళికలో ఔటర్ రింగ్ రోడ్డు కీలకమైనది. నిజాం కాలం నాడే ఓరుగల్లుకు విమానాశ్రయం ఉన్నది. ఆ తరువాత కాలంలో మూతపడ్డది. ఇప్పుడు మళ్ళా నగరంలో గాలిమోటరు మోత వినబడుతుందనే ఆశ పుడుతున్నది. హైదరాబాద్-వరంగల్ రహదారి పొడుగునా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటవుతున్నది. ఈ నేపథ్యంలో రహదారి పొడుగునా భువనగిరి, జనగామ వంటి పట్టణాలు అభివృద్ధి ఫలాలను పండించవచ్చు. ఆరు దశాబ్దాలకు పైగా పరాయి పాలనలో స్వాభిమానం మాటెత్తని కొందరు నాయకులు ఇప్పుడు తెలంగాణలో సాగుతున్న అభివృద్ధి పనులకు వంకలు పెట్టడం ఆశ్చర్యంగా ఉన్నది. వరంగల్ సమీపంలో జౌళి పార్కు పెడితే మరి మరో చోటికి అన్యాయం జరుగుతుందని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఆయా ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు ఇప్పటికే రూపొంది అమలవుతున్నాయి. యాదాద్రి అభివృద్ధికి చర్యలు తీసుకున్నప్పుడు కొందరు శివాలయాల సంగతేమిటని వంకర మాటలు మాట్లాడారు.


# పోలీస్‌కస్టడీకి రౌడీషీటర్ గేదెల రాజు హత్యకేసులోని నలుగురు నిందితులు

## - 8వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ

## - రహస్య విచారణ జరుపుతున్న న్యూపోర్టు పోలీసులు....?



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో పెను చంచలనం రేకిత్తించిన రౌడీ షీటర్ కొప్పెర్ల సత్యన్నారాయణ రాజు ఎలియాస్ గేదెల రాజు హత్యకు పాల్పడిన నిందుతులలో నల్గురిని న్యూపోర్టు పోలీసులు విచారణ నిమిత్తం న్యూపోర్టు పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. మంగళవారం కస్టడీకి అప్పగిస్తూ 8వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేసారు. గేదెల రాజు హత్య కేసులో ఎ3, ఎ4, ఎ5, ఎ8 నిందుతులు గుమ్మడిరవి, సూరాడ మహేష్, యెర్ని శ్రీనివాసరావు, మైలపల్లి విజయకుమార్‌లను మూడు రోజులు పాటు కస్టడీకి అప్పగీస్తూ మేజిస్ట్రేట్ ఉత్తర్వులను జారీ చేసారు. గేదెల రాజు హత్యకు దారితీసిన పరిస్థితులను లోతుగా విచారించేందుకు మరింత సమాచారం రాబేట్టేందుకు ఆ నలుగురు నిందుతుల్ని కస్టడీకి కోరుతూ న్యూపోర్టు పోలీసులు గాజువాక కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. అయితే ఈ పిటీషన్ విచారించిన మేజిస్ట్రేట్ 3రోజులుపాటు పోలీసులకు నిందుతుల్ని అప్పగించాలని ఉత్తర్వులు జారీచేసారు. న్యూపోర్ట్ పోలీసులు విచారణ నిమిత్తం సెంట్రల్ జైల్‌నుంచి నిందుతుల్ని తీసుకోచ్చారు. అయితే ఈ నెల నాటకీయ పరిణామాల మద్య లొంగిపోయిన ఎ1 నిందుతుడు డిఎస్పీ రవిబాబును విచారణ నిమిత్తం పోలీసులు కస్టడీకి తీసుకునేందుకు కేసును దాఖలు చేయకపోవడం వెనుక పెద్ద ఎత్తున కేసు ప్రక్కదోవ పడుతుందనే ప్రచారం జోరుగా సాగుతుంది. లొంగిపోయిన మరునాడే రవిబాబును ఆఘమేఘాల మద్య రిమాండ్‌కు తరలించడం, ఆపై విచారణ నిమిత్తం కస్టడీకి రవిబాబును తీసుకోకపోవడం వెనుక ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో పలు అనుమానాలను వ్యక్తంమవుతున్నాయి. ఎ1 నిందుతుడు రవిబాబును తప్పించేందుకు ప్లాన్ జరుగుతుందని గాజువాకలో ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. ఇందుకు రవిబాబు వర్గీయులు మంతనాలు జరుపు తున్నట్లు సమాచారం. కేసునంతటినీ ఎ2 నిందుతుడు క్షత్రియ భేరి ఎడిటర్ మాజీ రౌడీ షీటర్ భూపతిరాజు శ్రీనివాసరాజుకు అంట గట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అందుకే ఇంతవరకు ఎ2 నిందుతుడు క్షత్రియ భేరి ఎడిటర్ మాజీ రౌడీ షీటర్ భూపతిరాజు శ్రీనివాసరాజును పట్టుకునేందుకు వెనుకాడుతున్నారని, అయితే అంతా సక్రమంగా జరిగితే తెరపైకి ఎ2ని తేవాలనే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు సమాచారం.



**దొండపర్తి, శ్రీ సూర్య జంక్షన్ దరి, పరదేశీపాలెం ఆలయం వద్ద, 15, 31, 44 వార్డులలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేద ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరావురెడ్డి, జివియంసి అధికారులు, జన్మకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.**

# మండలంలో 18,693 చంద్రన్న బీమా బాండ్లు

## ఎంపిపి సుకల రమణమ్మ

నర్సీపట్నం : మండలంలో చంద్రన్న బీమా బాండ్లు 18,693 మంజూరు అయ్యాయని ఎంపిపి సుకల రమణమ్మ చెప్పారు. మంగళవారం ఆమె ధర్మసాగరంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడారు. త్వరలో వీటిని పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. రికవరీ విషయంలో జిల్లాలో ప్రధమ స్థానంలో నర్సీపట్నం ఉందన్నారు. ధర్మసాగరం గ్రామంలో ఎవరికైనా ఇంకా వ్యాపారాల నిమిత్తం డబ్బు అవసరం అయితే డబ్బులు సిద్దంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(వెలుగు) నర్సీపట్నం ఆధ్వర్యంలో రూ.2కోట్ల టర్నోవర్ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 9 పంచాయతీల్లోనూ గ్రూపు సభ్యులు చేసిన పొదుపు సుమారు రూ.2కోట్లు ఉందన్నారు. ఈ డబ్బు మొత్తాన్ని వివిధ సభ్యులకు, అవసరమైన సభ్యులకు వ్యాపారాల నిమిత్తం రుణాలు ఇచ్చినట్లు తెలిపారు.

సమావేశంలో ఏపిఎం సత్తిబాబు, సిసి సరోజిని, కుమారి, సుకల పద్మ పాల్గొన్నారు.

# కవి సమయం

## మానసిక మాలిన్యమును తొలగించుకోవాలి

మనస్సు మనిషిని నడిపిస్తుంది. ప్రతి మనిషి తన మనస్సు చెప్పిందే చేస్తూ వుంటాడు. మన మనస్సును శుద్ధి చేసుకొని జీవనయానం సాగిస్తే మనిషికి తిరుగు వుండదు. మన మనస్సులోంచి కుళ్ళు, కుతంత్రాలు ప్రారదోలాలి. ఇతరుల పట్ల పవిత్రమైన భావనతో మసలాలి. మంచి మనస్సుతో చేసే ఏ పనైనా మంచి ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. ఇతరులకు మంచి మనస్సుతో చేసే సహాయం గానీ, వారి సమస్యల పరిష్కారానికై సలహాగాని అత్యంత విలువైనది. మంచి సలహాతో వారు సమస్యల నుండి బయటపడవచ్చు. కానీ చాలామంది ఎదుటివారి అభివృద్ధిని పైకి అభినందిస్తూనే లోలోన వారి పతనాన్ని కాంక్షిస్తుంటారు. ఈర్ష్య, అసూయ అనేవి ఈ భావనకు మూలం. మనకు లేనిదానివి, కావలసినదానిని సాధించుకోవాలని అనుకోవడం మంచిదే. కానీ ప్రక్కవాడికి ఉన్నదానిని చూసి ఓర్వలేకపోవడం చాలా తప్పు. ఈ రకమైన మానసిక మాలిన్యం చాలామందిలో ఎక్కువ. మనస్సులోని మాలిన్యాన్ని తొలగిస్తే ముందుగా మనకు ప్రశాంతత లభిస్తుంది. దానితో సంతృప్తి కలిగి హాయిగా జీవించగలుగుతాం. ఈ విషయాన్ని గురించి ఓ శతక పద్యాన్ని మననం చేసుకుందాం

'పంటలోన కలుపు పనిగట్టుకొని పీకి
పారవేయవచ్చు పంట హెచ్చు
మనసులోని కలుపె? మనిషి తరముగాదు
కంటి నలుసుర పులికంటిమాట!'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

| మాసం : కార్తీక శు. షష్ఠి, ఉ. 8.49<br>పూర్వాషాఢ రా. 9.32; ఉ.వ.. 7.09 వరకు | బుధవారం<br>25-10-2017 |
|---|---|

**మేషం** : అసాధ్యమనుకున్న పనుసు తేలికగా పూర్తి చేస్తారు. రాజకీయ నాయకులు తరచు సభాసమావేశాల్లో పాల్గొంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది. ఖర్చులు అధికమవుతాయి. **వృషభం** :ఆర్థిక, కుటుంబ పరిస్థితులు ఆశాజనకంగా ఉంటాయి. ముఖ్యమైన వ్యవహారాలు మీరే సమీక్షించుకోవడం మంచిది. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. వీలైనంత వరకు బయట ఆహారం తీసుకోవడం చేయకండి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్షగా ఉంటుంది. దూరప్రయాణాలు తప్పవు. **మిథునం** : వృత్తి వ్యాపారాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో అప్రమత్తత అవసరం. ప్రతి పని చేతిదాకా వచ్చి వెనక్కిపోవడం వల్ల ఆందోళన పెరుగుతుంది. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. **కర్కాటకం** : ఆర్థిక విషయాల్లో మీ లెక్కలు తారుమారు కాగలవు. స్త్రీలకు ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. రాబడికి మించిన ఖర్చులుంటాయి. చేతిలో ధనం నిలబడటం కష్టమే. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరగలదు. భాగస్వామిక సమావేశాల్లో కొత్త అంశాలు చర్చకు వస్తాయి. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **సింహం** : బృంద కార్యక్రమాల్లో పాల్గొంటారు. మీ ఏమరు పాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చుకుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారులను ఆకట్టుకుంటారు. మీ శ్రీమతి ఆరోగ్యంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్ రంగాల్లో వారికి చికాకు తప్పదు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. **కన్య** :ఉద్యోగస్తులు పై అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. బ్యాంకింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త పడండి. నూతన పెట్టుబడుల విషయంలో జాగ్రత్త తప్పదు. గృహంలో ఒక శుభకార్యం సానుకూలమవుతుంది. ట్రాన్స్‌పోర్ట్, ట్రావెలింగ్ రంగాల వారికి చికాకులు తప్పవు. **తుల** : ఉమ్మడి వ్యవహారాలు, ఆర్థిక లావాదేవీలు సమర్థవంతంగా నిర్వ హిస్తారు. వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి పెరుగుతుంది. స్త్రీలకు ఆభరణాలు, విలాస వస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. **వృశ్చికం** : స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి సదవకాశాలు లభిస్తాయి. సోదరీ, సోదరుల మధ్య సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెలకువ అవసరం. ప్రత్యర్థులు మిత్రులుగా మారుతారు. చేస్తున్న ఉద్యోగాలను తొందరపడి వదులుకోవద్దు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. **ధనుస్సు** : ఫైనాన్సు, షేర్ వ్యాపారులు తెలివిగా ప్రవర్తిస్తే మంచి లాభాలు పొందుతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. ఏదైనా అమ్మకానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. **మకరం** : ప్రయాణాల్లోను, బ్యాంక్ వ్యవహారాల్లోను మెలకువ అవసరం. మీ పనులు అన్నీ స్వయంగా చూసుకోవడం వలన చాలా నష్టాలు నివారింప బడుతాయి. ఆర్థిక కార్యకలాపాలకు లోటు లేని జీవనం సాగుతుంది. **కుంభం** : వృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. పై చదువుల విషయంలో విద్యార్థుల ఆసక్తిని తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారు. పాత మిత్రుల కలయిక మీకు సంతృప్తినిస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయడం వల్ల సంతృప్తి కానవస్తుంది. రాజకీయాల్లోని వారికి కార్యక్రమాలు వాయిదా పడటం వల్ల ఆందోళన తప్పదు. **మీనం** : వ్యాపారాభివృద్ధికి చేసే కృషిలో సఫలీ కృతుల వుతారు. ప్రియతముల కోసం ధనం బాగా వ్యయం చేస్తారు. కుటుంబీకుల మధ్య బంధువుల ప్రస్తావన వస్తుంది. ఉద్యోగస్తులు విలువైన కానుకలిచ్చి అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శు భప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను
Minimum 7 days
క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 19 వరకు ఇందిరమ్మ శత జయంతి ఉత్సవాలు

## మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు


మాట్లాడుతున్న మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

నర్సీపట్నం : భారతరత్న, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ శతజయంతి ఉత్సవాలను నవంబర్ 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. నర్సీపట్నంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 5న జిల్లా లేదా నగర కేంద్రాల్లో(జిల్లాలలో ఒక చోట మాత్రమే) ఇంటర్, డిగ్రీ ఆపై చదువుతున్న విద్యార్థులకు ఇందిరమ్మ సేవలపై పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 19 వరకు ఇందిరమ్మ విగ్రహాలను శుభ్రం చేయడం, నూతన రంగులతో అలంకరించడం చేయాలన్నారు. ఇందిరమ్మ సేవల ముఖ్యాంశాలను ఫ్లెక్సీలుగా తయారు చేసి మండల కేంద్రాలు, పట్టణ, నగర, డివిజన్లు, గ్రామాల్లోని దళిత బలహీన వర్గాల కాలనీల్లో పెట్టడం చేస్తామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ప్రచార రథాన్ని తయారు చేసి ఇందిరమ్మ సేవలను కొనియాడుతూ తయారు చేసిన పాటలు, ఉపన్యాసాలు సిడిలను వినిపిస్తూ పల్లెపల్లెకు ప్రచారం చేయడం, కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 19వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో అన్నదానాలు, రక్తదానం, పుస్తకాల పంపిణీ, బట్టలు పంపిణీ తదితర సామాజిక సేవా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి విస్తృత ప్రచారం జరిగేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# కోలంకలో ఘనంగా లక్ష కుంకుమార్చన

కాజులూరు: మండలంలోని కోలంక గ్రామంలో స్థానిక పార్వతీ సమేత ఉమాసోమేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన, కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. స్థానిక క్షత్రియ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇంద్రగంటి గోపాలం, మోడవరపు బ్రహ్మన్న, కొత్తలంక సుబ్రమణ్యశర్మ, 15మంది వేద పండితులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గణపతి హోమం, మహా రుద్రాభిషేకం, పార్వతీ సమేత లక్ష బిల్వార్చన, పంచామృతాలు, పండ్ల రసాలు, సుగంధద్రవ్యాలతో అభిషేకాలు, కుంకుమపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కరప ఆత్మ కమిటీ ఛైర్మన్ డి.వి.నరసింహారావు, అచ్యుత రామరాజు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వరదా శేషారావు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకే

# ట్రాఫిక్ నిబంధనలు

కాజులూరు : రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు గొల్లపాలెం పోలీసు స్టేషన్ ఎస్సై షేక్ జబీర్ అన్నారు. గొల్లపాలెంలోని, కాకినాడ కోటిపల్లి రహదారిపై ఎస్సై షేక్ జబీర్, స్టేషన్ సిబ్బంది వాకాబంది నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న మోటారు బైక్‌లు, లారీలు, బస్సులు, టాక్సీలు, కార్లు తదితర వాహనదారుల నుంచి రూ.7.705లు జరిమానాగా వసూలు చేశారు. తాగి వాహనం నడుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారిని కోర్టుకు తరలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిలు గంగరాజు, ధనరాజు, రమణ, సిబ్బంది మోహనరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మడకపాలెం శ్మశానానికి వెళ్ళే రహదారిని

# శుభ్రము చేసిన యువత

పరవాడ: పరవాడ మండలము మడకపాలెం గ్రామంలో యువత కొంతమంది మడకపాలెం శ్మశానానికి వెళ్లే రహదారిని శుభ్రం చేశారు. మడకపాలెం గ్రామస్థుల ఈ యువకులు చేసే మంచిపని గురించి కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచిపనులు చేయాలని గ్రామస్తులు అన్నారు. దీనికి సహకరించిన యువతకి గ్రామస్థులు అభినందనలు తెలిపారు.


ఉత్తర నియోజకవర్గంలో 39వవార్డు మాధవధార లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కుటుంబం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి పాల్గొన్నారు. సుమారు 150 ఇల్లులు తిరిగి జగన్ ప్రకటించిన నవరత్నాల గురించి వివరించారు. ఈ కార్యక్రమమంలో ప్రచార కమిటి అధికార ప్రతినిధి రాము, పి.సునీత మాలతీ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగము జనరల్ సెక్రటరీగా నిమమితులైన పి.శ్రీదేవి వర్మ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్ర మౌళిని తమ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్ర మౌళి పి.శ్రీదేవి వర్మను శాలువాతో సత్కరించి పార్టీ పటిష్ఠతకు కృషి చేయవలసిందిగా కోరారు. 34వవార్డు అధ్యక్షలు పైడి రమణ, ఝూన్సీ, వి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెదేపా కార్యక్రమం

దత్తిరాజేరు: మండలంలో ఇంటింటికి తేదాపా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కె.ఎ.నాయుడుగారు నాలుగు గ్రామాల్లో నిర్వహించారు. మొదటిగా టి.భూర్జవలస, సరయ్యవలస, సొరరి, దాసుపేటలో గ్రామాల్లో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వపధకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. తరువాత ఆ గ్రామాల నాయకులతో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, తరువాత చంద్రన్నబాటలో సిసి రోడ్లు వేగంగా వెయ్యాలని సూచించారు. ఇంకా పేద ప్రజలను గుర్తించి అందరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు సక్రమంగా అందే విధంగా చూడాలని సూచించారు. ఆయనతో పాటు ఎంపిపి బెజవాడ రాజేశ్వరి, మండలపార్టీ కన్వీనర్ బోడసింగి సత్తిబాబు, చప్ప చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులను

# తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



అనంతగిరి : అక్రమంగా విధులనుండి తొలగించిన సెక్యూరిటీ గార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ అనంతగిరి హరిత హిల్ రిసార్ట్ కార్మికులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ ఏపీ టూరిజం శాఖలో 12 సంవత్సరాల నుంచి సెక్యూరిటీ గార్డులు గా నిర్వహించుచునరు తైడ నుంచి ఇద్దరు సెటీ లైబన్ జలడ సుబ్బారావు అనంతగిరి నుండి 3 ముగ్గురు సెటీ బాలకృష్ణ పాంగి రామారావు బి గురు వీలను తొలగించి 20 రోజులు అవుతున్నా నేటికీ విధుల్లోకి తీసుకోలేదు వీరికి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డి.విజయ్ కుమార్ డి.బుద్ధరాజు పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## బాక్సింగ్ పోటీ విజేతలుగా

# ఏవిఎన్ విద్యార్థినులు


విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

విశాఖపట్నం: ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీల్లో నగరంలోని ఏవిఎన్ కళాశాల విద్యార్థినులు ఐదుగురు విజేతలుగా నిలిచారు. టర్కీలో అంతర్జాతీయ మహిళా బాక్సింగ్ పోటీల్లో బికాం విద్యార్థిని బి.నిఖిత విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. అదేవిధంగా రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి మహిళా బాక్సింగ్ పోటీలలో ఏవిఎన్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థినులు నలుగురు విజేతలుగా నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. కె.మౌనిక, ఎస్.లలిత, ఎం.సబిత, పురాథిలు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ డా.బిజెవి.కొండలరావు, క్రీడల కమిటీ ఛైర్మన్ సి.హెచ్.మధుసూదనరావు, క్రీడల కమిటీ మెంబర్ డా.సి.హెచ్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ విద్యార్థినులు పోటీలకు వెళ్ళారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇ.అన్నపూర్ణ తదితరులు అభినందించారు.

# నిలకడగా కల్యాణపులోవ నీటిమట్టం

రావికమతం : రావికమతం మండలం కల్యాణపులోవ జలాశయ నీటిమట్టం నిలకడగా ఉంది. జలాశయంలోకి వచ్చే నీరు ఉధృతి తగ్గుముఖం పట్టింది. జలాశయంలోకి 30 క్యూసెక్కులు మాత్రమే ఇన్‌ఫ్లో రావడంతో జలాశయం నీటిమట్టం పెరగలేదని జలాశయ ఏఈ సత్యనారాయణ తెలిపారు.

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పనకు

# సాధ్యాసాధ్యములను పరిశీలించుటకు టీము నియామకం



విజయనగరం: తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు కల్పించుటకు సాధ్యాసాధ్యములను పరిశీలించుటకు నలుగురు సభ్యులతో టీమును నియమించడమైనదని జిల్లా కలక్టరు వివేక్ యాదవ్ తెలిపారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా నెల్లిమర్ల మండలంలోని సారిపల్లి, నీలంరాజుపేట, కుదిపి గ్రామాలలో వ్యవసాయ సాగుభూములు ముంపుకు గురవుతున్నాయన్నారు. ఆయా గ్రామాలలో నివసిస్తున్న కుటుంజాలను ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలుగా గుర్తిం చేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కమిటీలో టిటిపిఆర్ సర్కిల్ సూపరిం టెండింగ్ ఇంజనీరు, విజయ నగరం రెవిన్యూ డివిజనల్ అధికారి, బొబ్బిలి లేండ్ ఎక్వి జిషన్ ప్రత్యేక ఉప కలక్టరు, టిఆర్‌టిఎస్ కార్య నిర్వహక ఇంజనీరు ఉన్నారు.

# గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా చేస్తున్న ఘనత టీడీపీదే

## ఎంపీపీ శింగంపల్లి సన్యాసిదేముడు


గ్రామంలో టీడీపీ నాయకులు

నాతవరం : పెదజగ్గంపేట గ్రామంలో మంగళవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ టీడీపీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి సన్యాసిదేముడు మాట్లాడుతూ మంత్రి హయాంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నాతవరం మండ లంపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మండలం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ చంద్రబాబునాయుడు ప్రతీ నియోజకవర్గం అభివృద్ధిని నిధులు వెచ్చిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ కరక సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి చొరవతో మండలం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. ఎన్నడూ లేని విధంగా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ లాలం అబ్బారావు, టీడీపీ నాయకులు అప్పన్న దివానం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యపూర్వీకుల సేవాస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలి



విజయనగరం: ఆర్యవైశ్యపూర్వీకులు చూపిన సేవాస్ఫూర్తిని నేటి తరం కూడ కొనసాగించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని శాసనమండలి సభ వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వినర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారంనాడు తోటపాలెం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెల్లిమర్ల సమీపంలోని ఓ తోటలో జరిగిన కార్తీక సమారాధనలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘంనేతలు ఎమ్మెల్సీ కోలగట్లను సాదరపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా వాసవీమాతకు కోలగట్ల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన సభలో కోలగట్ల మాట్లాడుతూ తోటపాలెం ఆర్యవైశ్య సంఘం చేస్తున్నా సేవలకు కొనియాడారు. కార్తీక సమారాధనలు అసమానతలను తొలగించి మైత్రి బంధానికి తోడ్పడతాయని ఆధ్యాత్మిక విలువలు తెలియచెప్పేందుకు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘంనేతలు కోలగట్లను ఉచితరీతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సీనియర్ కౌన్సిలర్ కేదారశెట్టి సీతారామమూర్తి (రాంపండు), కట్టమూరి ప్రభాకర్, పెంటపాటి విజయకుమార్, తోటపాలెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.వి.గురుప్రసాద్, కార్యదర్శి గూడూరి నర్సింగరావు, కోశాధికారి ఎస్.సన్యాసిరావు, సంఘం వ్యవస్థాపకులు ఒబ్బిలిశెట్టి ఏడుకొండలు, ఉశిరికళ చంద్రశేఖర్, చెక్కాశ్రీను, రవ్వారాజారావు, మండవల్లి వెంకటరాజు, బండారు శేఖర్, పెక్కు సంఖ్యలో ఆర్యవైశ్యకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వాటర్‌ట్యాంకు వితరణ

రావికమతం : రెబల్‌స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా రెబల్‌స్టార్ కొత్తకోట యూత్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో వాటర్‌ట్యాంక్ వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా మరెన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. కళాశాలకు వాటర్ ట్యాంకు అందించినందుకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందల దేవ, తురాల శ్రీను, పి.దేవ, కోట మహేష్, ప్రభాస్ ప్యాన్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు**
**విశాఖపట్నం**
**S.O.P.16/2017**

**Between:-**
**Seela Sudha Rani ...Petitioner**
**And:-**
**Seela Sri Kanth and others ...Respondents**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ గారి భర్తగారయిన సీల రమేష్‌గారికి వారసురాలుగా (లిగల్‌హెర్)గా డిక్లర్ చేయమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఇందలి ప్రతివాదులు కాక ఇంకా ఎవరయిన ఎట్టి అక్షేపణలు ఉన్న ఎడల పైన ఉదహరించిన కోర్టులో **తేది.14-11-2017 దిన ఉదయం 10.30 గం॥లకు** హాజరు అయి మీరు గాని మీ తరపు వకీలు ద్వారా గాని కోర్టు వారికి మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచవలెను. లేనిచో ఉన్న ఆధారాల ప్రకారం పరోక్షంగా తీర్పు చెప్పబడునని ఇందుమూలంగా యావన్మందికి తెలియపరచడమైనది.

**K.రవిబాబు**
**అడ్వకేట్**
**పిటీషనర్ తరపు న్యాయవాది**
**విజయనగరం.**
**సెల్ నెం:9440343921**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**S.O.P 10/2017**

**Between:**
**S.Kanakamma D/o.late Karaka Pyditalli karaka Ramudu alias Rambabu ...Petitioners**
**And**
**1) Manager Indian Oil Corporation Ltd., Scindia, Visakhapatnam.**
**2) General Manager (E.R) Indian Oil Corporation Ltd, 139(1), Thabar Gandhisalai Nungem Bakkam, Chennai-800034**
**...Respondents**

**PUBLIC NOTICE**

In the above CASE, SOP 10/2017 Petitioners apply for succession certificate.The honourable court order notice to public any person have any objection, they may be attend to court and submit their objuctions in person or through their advocate on **02-11-2017 10.30AM.** In case there is no objections the Honourable court decide SOP after trail hence this notice to public.

Dt.24/10/17
Visakhapatnam.

**Sri. N.V.D.S.N.Murthy**
**Advocate for petitioners**
**Door No.12-15-8,**
**Visakhapatnam-530002**
**Cell No:9492128371**

**IN THE HONOURABLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.243/2017 in O.S.83/2017**

**Between:**
**1. M/s.S.R.G Mineral & Metals, rep.by its proprietor, Sri Naval Kishore Khaitan**
**2. Sri Naval Kishore Khaitan ...Petitioners/Plaintiffs**
**And:**
**1. HDFC Bank, rep.by its Branch Manager, Gajuwaka Branch, Visakhapatnam.**
**2. Bank of Maharashtra, rep. by its Chief Manager, Binayaka Complex**
**3. M/s. Tirupati Fuels Private Limited, rep.by its President, Mr.Ramesh Sharma**
**4. HDFC Bank, Jagadamba Centre Branch, Jagadamba Centre, Visakhapatnam. ...Respondents/Defendants**

**Summons to 3rd respondent**

**To**
**3rd respondent**
**M/s.Tirupati Fuels Private Limited, rep. by its President, Mr. Ramesh Sharma, aged about 57 years, Plot No.21, 30, 31 IDA, Parawada, Visakhapatnam, Andhra Pradesh.**

Whereas the plaintiffs filed the above interim application in the above suit against you and others for the reliefs mentioned therein. Please take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable II Addl. District Judge Court, Visakhapatnam on 20-11-2017 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

**(By order of the Hon'ble Court)**

**Tatavarthy Law Chambers(TLC)**
**T.V.S.K.KANAKA RAJU**
**M.A.S.PRABHA**
**Advocates**
**Visakhapatnam**
**Ph:0891-2755164**

**IN THE HONOURABLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.83/2017**

**Between:**
**1. M/s.S.R.G Mineral & Metals, rep.by its proprietor, Sri Naval Kishore Khaitan**
**2. Sri Naval Kishore Khaitan ...Plaintiffs**
**And:**
**1. HDFC Bank, rep.by its Branch Manager, Gajuwaka Branch, Visakhapatnam.**
**2. Bank of Maharashtra, rep. by its Chief Manager, Binayaka Complex**
**3. M/s. Tirupati Fuels Private Limited, rep.by its President, Mr.Ramesh Sharma**
**4. HDFC Bank, Jagadamba Centre Branch, Jagadamba Centre, Visakhapatnam. ...Defendants**

**Summons to 3rd defendant**

**To**
**3rd defendant**
**M/s.Tirupati Fuels Private Limited, rep. by its President, Mr. Ramesh Sharma, aged about 57 years, Plot No.21, 30, 31 IDA, Parawada, Visakhapatnam, Andhra Pradesh.**

Whereas the plaintiffs filed the above suit against you and others for the reliefs mentioned therein. Please take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable II Addl. District Judge Court, Visakhapatnam on 20-11-2017 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

**(By order of the Hon'ble Court)**

**Tatavarthy Law Chambers(TLC)**
**T.V.S.K.KANAKA RAJU**
**M.A.S.PRABHA**
**Advocates**
**Visakhapatnam**
**Ph:0891-2755164**

# పెద్దాపురం ఏరియా ఆసుపత్రిలో అలజడి

## కలుషిత ఆహారం తిని అస్వస్థత

- పెద్దాపురం ఆసుపత్రిలో చికిత్స - పరామర్శించిన హోంమంత్రి చినరాజప్ప

- రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా




పెద్దాపురం : గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో గత రాత్రి సుమారు 70 మంది కలుషిత ఆహారం భుజించి అనారోగ్యం పాలైనారు. సుమారు 70 మంది రోగులను ఉపముఖ్యమంత్రి చినరాజప్ప మంగళవారం ఉదయం పెద్దాపురం ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వైద్యం నిమిత్తం అదనంగా డాక్టర్లను తక్షణం రప్పించబడునని, అంబులెన్స్ అందుబాటులో ఉంచబడినదని, అన్నారు.

ఈ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేయడానికి ప్రతిపాదనలు పంపబడినవని, తక్షణ వైద్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించామని తెలిపారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్‌మోహన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లుగా 38 మంది ఉన్నారని, అవుట్ పేషెంట్లుగా 70 మందిని డిస్టార్జ్ చేశామని తెలిపారు.

ఈ సమావేశంలో చైర్మన్ రాజా సూరిబాబు రాజు, వైస్ చైర్మన్ కురుపూరి రాజు, ఆసుపత్రి అధ్యక్షుడు బొడ్డు బంగారుబాబు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ విధ్యార్థికి నగదు బహుమతి అందజేసిన ఎమ్మెల్యే పల్లా



గాజువాక: జీవీయంసీ 63వ వార్డుకు చెందిన ఉత్తమ విద్యార్థి బొడ్డేటి దివాకర్ తల్లి వెంకటలక్ష్మికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 10వేల రుపాయల చెక్కును మంగళవారం అందజేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ విధ్యార్థులను ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని అన్నారు. 63వవార్డు వార్డు తెదేపా అధ్యక్షుడు, బాలకృష్ణ ఫ్యాన్స్ అషోసియోషన్ అధ్యక్షుడు గోమాడ వాసు మాట్లాడుతూ సినీ నటుడు బాలకృష్ణ 101చిత్రం విడుదల సందర్బంగా రాష్ట్రంలో 10వ తరగతిలో 10కి10పాయింట్స్ వచ్చిన 101 మంది విద్యార్థులకు బాలయ్య సొంత నిధులతో విద్యార్ధి ఒక్కరికి రూ.10వేల చొప్పున చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, అందులో భాగంగా 63వవార్డులో నివాసముంటున్న బొడ్డేటి దివాకర్ 10వ తరగతిలో ఉత్తమ ర్యాంక్‌ను కనబర్చి నందుకు ఈ చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఆగ్రీగొల్డు బాధితుల నమోదు ప్రక్రియ

పెందుర్తి : అగ్రీగొల్డు భాధితులకు తాము జామ చేసిన మొత్తన్ని తిరిగి చేల్లించాలంటూ న్యాయ స్ధానం ప్రభుత్వన్ని ఆదేశించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అన్నీ పోలీస్ స్టేషన్లో పరిదిలో ఆగ్రీగొల్డు భాధీతులు నమోదు పక్రియ ఈ నెల 12 తేది నుంచి శ్రీకారం చుట్టుని విషయం వీదితమే. దీనిలో భాగంగా పెందుర్తి మండలం, జి.వి.ఎం.సి పరిధిలో ఉన్నా 69,70,71 వార్డులలో ఉన్నా అగ్రీగోల్డు భాధీతులు అందరూ నాయుడుతోట వద్ద గల తులసీ కళ్యాణ మండపంలో ఈ నమోదు పక్రియ కార్యాక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భాధీతులు ఇప్పటికే ఆన్‌లైన్లో నమోదు చేసుకున్న వారికి ఈ కేంధ్రలలో ప్రతి ఒక్కరికి ఓ తేది ని నిర్ణయించి దాని ప్రకారం వీరు నమోదు పక్రీయ చేపడుతున్నారు. భాధీతులు ఉత్సహాంతో నమోదు సెంటర్లు వద్ద కనిపిస్తున్నారు. ఇప్పటికైన తమకు డబ్బులు వస్తాయోనన్న ఆశతో భాధీతులు ఏదురు చుస్తున్నారు.

## ప్రధానమంత్రి, చంద్రన్నబీమా చెక్కుల పంపిణీ

ఆలమూరు : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా మండల పరిధి పలు గ్రామాలలో ఇటీవల సహజ మరణం పొందిన వారి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి, చంద్రన్న బీమా చెక్కులను అందజేసారు. నవాబుపేట గ్రామానికి చెందిన వరసాల వెంకట్రావు భార్య వరసాల కుమారికి రూ.2 లక్షలు, మడికి గ్రామానికి చెందిన ఉంట్రాజవరపు భాస్కరరావు భార్య మార్తమకు రూ.2లక్షలు, ఆలమూరుకు చెందిన బొడ్డు శ్రీను భార్య కుమారికి రూ.2లక్షలు, ముంగమూరి రాజు భార్య రామలక్ష్మికి రూ.30వేలు చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి. చైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), జెడ్‌పిటిసి దండంగి మమత, ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, ఎంపిటిసి అనుసూరి నాగరత్నం, టిడిపి నాయకులు కొత్తపల్లి కృష్ణ, రాయుడు సూరిబాబు, ఎపిఎం ఎన్.సాంబశివరావు, భీమా మిత్ర బి.శిరీష, సిహెచ్. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ హైట్స్ అపార్ట్‌మెంట్ ఒక ఉన్నత శిఖరం

పెద్దాపురం : పెద్దాపురం పట్టణంలో పాత హాస్పిటల్ వీధిలో నిర్మించిన లక్కీ హైట్స్ అపార్ట్‌మెంట్ పెద్దాపురం పట్టణానికి ఉన్నత శిఖరం వంటిదని ఉపముఖ్యమంత్రి , హెూం మంత్రి చినరాజప్ప అన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం చినరాజప్ప లక్కీ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన సత్కార సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన ప్రాంతంలో నిర్మించిన 75 అపార్ట్‌మెంట్లు, ప్రస్తుతం నిర్మిస్తున్న మరొక 75 అపార్ట్‌మెంట్లు అందరికీ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ప్లాట్లులో ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగుల, ప్రముఖ వ్యాపారుల, పారిశ్రామికవేత్తలు నివసిస్తున్నారని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న మరొక నివాసం ప్రారంభం కాగలదని, దీనితో పెద్దాపురం పట్టణంలో నిర్మించిన 150 లక్కీ హైట్స్ ప్లాట్స్ అపార్ట్‌మెంట్ పట్టణానికి ఉన్నత శిఖరం వంటిదని కొనియాడారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, వైస్ చైర్మన్ కురుపూరి రాజు, అపార్ట్‌మెంట్ యజమానులు వేముల సతీష్, జల్లూరి ఈశ్వరరావు, పాలకుర్తి రాజేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి వ్యాయామశాల సందర్శన

పెద్దాపురం : పెద్దాపురం పట్టణం గౌరి కాలనీ ప్రాంతంలోగల అభ్యుదయ క్రీడా సాంస్కృతిక సంక్షేమ సంఘంలోగల వ్యాయామశాలను ఉపముఖ్యమంత్రి, హెూం మంత్రి చినరాజప్ప మంగళవారం ఉదయం సందర్శించారు.

ఈ వ్యాయామశాల పట్టణంలోనే కాక, జిల్లాలోనే అత్యంత ఆదునికమైనదని, ఆరోగ్య సేవలు అందించడం ఆనందదాయకమని కొనియాడారు. వ్యాయామశాలలో గల మూడు భాగాలను ఆయన సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ రాజా సూరిబాబు రాజు, వైస్ చైర్మన్ కురుపూరి రాజు, వ్యాయామశాల అధ్యక్షుడు జల్లూరి వీర్రాజు, సెక్రటరీ తూతిక రాజు, శిక్షకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని హెూంగార్డు మృతి



అరకులోయ : డుంబ్రిగుడ మండలంలోని రాళ్లగెడ్డ సమీపం వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో అరకు వేలి నుండి డుంబ్రిగుడ వైపు వెళ్తున్న హెూంగార్డు రవి రాజు (32)కు తీవ్ర గాయాలు కావడంతో పరిసర ప్రాంతంలోగల కొంతమందికి తెలిసిన వెంటనే 108ను ఆశ్రయించగా హుటాహుటిన అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృత్యువాతపడ్డాడు. ఈ సంఘటన వివరాల్లోకి వెళితే.. రవిరాజు అరకులోయ మండల పోలీసు స్టేషన్‌లో హెూంగార్డుగా పని చేస్తున్నట్లు తెలిసింది.

క్షతగాత్రుడు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కౌశిల్ గోదావరిపై అవగాహనా సదస్సు

రావులపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారముతో జిల్లా పరిపాలనా విభాగము ఆధ్వర్యంలో రావులపాలెం మండలంలో అన్ని గ్రామాల్లో గల ఎస్.సి., ఎస్.టి., బి.సి., కాపు, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ లబ్దిదారులతో పాటు ఆసక్తి గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎమ్‌పిడివో వై ఉమా మహేశ్వరరావు తెలిపారు.

ఈ శిక్షణ ఏడు రోజులపాటు ఉంటుందని, మండల హెడ్ క్వార్టర్స్ నందు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ శిక్షణపై నేడు ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. లబ్దిదారులు ఈ అవగాహనా సదస్సుకు హాజరై కౌశిల్ గోదావరిపై వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## కూలింగ్ వాటర్ ఫిల్టర్ బహూకరణ



రావులపాలెం : పోలీస్ స్టేషనుకు వచ్చే వెళ్ళే ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం (నాని) మంగళవారం బహూకరించారు. ఈ రకమైన సేవలకు పూనుకునే దాతల ఔదార్యం మరువలేనిదని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్. విద్యాసాగర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఆర్.వి. రెడ్డి, పోలీసు సిబ్బంది, గోపిశెట్టి రామచంద్రుడు, వైవి తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి గుర్తు తేలియని యువకుని మృతి



పెందుర్తి : వేగంగా ప్రయాణిస్తున్నా రైలు నుంచి జారీ పడి 30 ఏళ్ల యుమకుడు మృతి చెందాడు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రైల్వే ట్రాక్ పై మంగళవారం జరిగింది. దువ్వడ రైల్వే జి.ఆర్.పి.ఎఫ్ ఎస్.ఐ టి. కామేశ్వరరావు విలేఖరులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం పెందుర్తి రైల్వే ట్రాక్‌పై గుర్తు తేలియని యువకుని శవం ఉన్నట్లు స్ధానికులు తమకు ఫోను ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు తాను తన సిబ్బంది సంఘటన స్ధలం వద్దకు చేరుకున్నామన్నారు. మృతుని వయస్సు 30 ఏళ్లు ఉంటుందన్నారు.

అతను నీలం కలర్ షార్టు, నీలం కలర్ జీన్ ప్యాంటు ధరించి ఉన్నారన్నారు. ఇతను ఆచూకి ఏవ్వరికి తేలిసిన దువ్వడ జి.ఆర్.పి.ఎఫ్ పోలీసులకు సంప్రదించాలన్నారు. ఈ యువకుని మృత దేహాన్ని కె.జి.హెచ్ మాచ్చురీలో భద్రపరుస్తామన్నారు. మృతిని బంధువులు ఈ శవన్ని గుర్తించి తమను సంప్రదిస్తే వారికి ఈ శవాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.

## రైతులు రుణమాఫీ పత్రాలు నమోదు చేయించుకోవాలి

మాడుగుల: రైతులు మూడో విడత రణమాఫీ పొందడానికి రుణ ఉపశమన పత్రాలను బ్యాంక్‌లో నమోదు చేయించుకోవాలని మాడుగుల ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరిహింహం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పొందడానికి రుణ ఉపశమన వివరాలను రైతులు తమ బ్యాంక్‌కు తెలియజేస్తే వారికి సత్వరం ప్రభుత్వం మంజూరు చేసిన మూడో విడత రుణమాఫీని వారి అకౌంట్లుకు జమజేయడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయ అనుబంద రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. గృహరుణాలను కూడా 8.35శాతానికే అందిస్తున్నామని అర్హులైన వారు తమ బ్యాంక్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# జన్మభూమి కమిటీలను ప్రభుత్వమే ఏర్పాటు చేసింది

## - శాసన మండలి ఉపాధ్యక్షులు "ఆర్.ఎస్."

ఆలమూరు :- ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కొన్ని మార్గదర్శకాలతో ప్రభుత్వమే జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసిందని శాసనమండలి ఉపాధ్య క్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన మంగళవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ ఏఈ ఎస్.జేజిబాబు మండలంలో నిర్వహించ బడుతున్న గృహ నిర్మాణాలపై సమావేశంలో వివరిస్తూండగా మండల ప్రతిపక్ష నాయకులు రాయుడు లక్ష్మణరావు జన్మభూమి కమిటీల వారు లబ్దిదారుల ఎంపికలో అవతవకలుకు పాల్పడుతున్నారని, జన్మభూమి కమిటీలను రద్దుచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వమే ఏర్పాటుచేసిందని, దీనిపై జన్మభూమి కమిటీ సభ్యులు అవతవకలకు పాల్పడితే మీరు అడగవచ్చునని ఆయన అన్నారు. సమావేశంలో ఆయ శాఖల అధికారులు వారి శాఖలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వివరించుచుండగా మండల ప్రతిపక్ష నాయకుడు లక్ష్మణరావు ఒక్కరే పలువాటిపై ప్రశ్నించగా శాసన మండలి ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆయా అధికారులతో వివరణలు ఇప్పించడం, సూచనలు చేయడం, పలు అంశాలపై ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

సమావేశం ఆశాంతం ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా నిర్వహించబడటానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రెడ్డి సుబ్రహ్మణ్యం కీలకంగా నిలిచారు. అనంతరం ఇటీవలన నూతనంగా ఆలమూరు మార్కెట్ కమటీ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు)ని మండల పరిషత్ తరపున సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దండంగి మమత, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఎంఈఓ ఎన్.రామచంద్రరావు, ఏఓ కె.వి.ఎన్.రమేష్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ జివి ఆచారి, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, ఆర్&బి ఏఈ పి.ప్రసన్నకుమార్, ఇరిగేషన్ ఏఈ కె.శివకుమార్, తదితర ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కుంగ్-ఫూ, కిక్ బాక్సింగ్ పోటీలలో ఆలమూరు విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు :- ఇటీవల రాజమహేంద్రవరంలోని గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో డబ్ల్యు.డబ్లు.ఎ.కె.ఓ. నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి కుంగ్-ఫూ, కిక్ బాక్సింగ్ పోటీలలో ఆలమూరు విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. కరాటే పోటీలలోని బ్రౌన్ బెల్ట్ విభాగంలో జొన్నాడకు చెందిన పి.నానిబాబు ద్వితీయ స్థానంలోను, గ్రీన్‌బెల్ట్ విభాగంలో నర్సిపూడికి చెందిన డి.డి.కాళీకృష్ణ ద్వితీయస్థానంలోను, వైట్‌బెల్ట్ విభాగంలో పినపళ్లకు చెందిన పి.రాహుల్ తృతీయస్థానంలోను నిలిచారు. వీరిని గ్రాండ్ మాస్టార్ టి.అబ్బులు, సిదార్ధ హైస్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు, కుంగ్-ఫూ మాస్టార్లు ఎల్.వెంకటరెడ్డి, సెంథిల్‌కుమార్ తదితరులు అభినందించారు.

# కాలువలో జారి పడి మహిళ మృతి

రావులపాలెం: మండల పరిది లక్ష్మీ పోలవరం గ్రామానికి చెందిన పాటి మంగాలక్ష్మి (48) ప్రమాదవశాత్తు మంగళవారం కాలువలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మృతురాలు కార్తీక మాసం సందర్భముగా ప్రధాన పంట కాలువ, కమ్మర రేవు వద్ద కార్తీక పుణ్య స్నానం ఆచరించుటకు వెళ్ళి ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయి ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు, స్థానికులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టగా సమీప ప్రాంతంలో మృతదేహాన్ని గుర్తించినట్లు తన కుమారుడు పాటి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి పంపినట్లు హెచ్‌సి ఎమ్.వి. రమణ తెలిపారు.

# సినీ హీరో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం : ఆరడుగుల టాలీవుడ్ అందగాడు ప్రముఖ సినీ నటుడు రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు రావులపాలెం డిగ్రీ కళాశాల ఆవరణలో మంతెన రవిరాజు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, బండారు సంజీవ్‌తో పాటు పలు రాజకీయ ప్రముఖులు, ప్రభాస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం కళాశాల ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో ముందుగా భారీ కేక్ కట్‌చేసి అభిమానులు పంచుకున్నారు. అనంతరం సినీ గాయకులు శ్రావణ భార్గవి, శ్రీకృష్ణ, మోహిని, దామిని, మృదుల, సాయి శిల్ప, సాకిత్ లు ప్రభాస్ నటించిన పాటలతో అభిమానులను ఉర్రూతలూగించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, కర్రి నాగిరెడ్డి, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, కర్రి అశోక్‌రెడ్డి, మల్లిడి ఆంజనేయరెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, జవ్వాది రవిబాబు, బొక్కా ప్రసాద్, బాలరాజు, సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై విద్యాసాగర్, షేక్ అజహర్, వేల సంఖ్యలో ప్రభాస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకవన సమారాధన

అమలాపురం : స్ధానిక కన్యాకాపరమేశ్వరి వైశ్య సంఘం ఆద్వర్యంలో మంగళవారం కార్తీకవనసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీవాసవీకన్య కాపరమేశ్వరి అమ్మవారి ఆలయప్రాంగణంలో ఉసిరి చెట్టు వద్ద కార్తీకమాస వనపూజను అన్నదాత గాదె సుబ్బారావు దంపతులు, పలువురు వైశ్య దంపతులు చేజరిగింది. అనంతరం అ

న్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈఅన్నసమారాధనలో పట్టణ,పరిసరగ్రామాల నుంచి వైశ్యసోదర,సోదారిమణులు వేలాదిమంది పాల్గోని సహబంతిబోజనం జరుపు కున్నారు. ఈకార్యక్రమంలో కార్తీకవనసమారాధన శాస్వతనిధికి బచ్చు సుబ్రహ్మణేశ్వర్రావురూ10116 లు,గుడివాడ రాంబాబు& సన్స్ రూ5116లు సంఘ అధ్యక్షులు యెండూరి నాగేశ్వరరావుకు అందచేసారు. వారితోపాటు మరికొంతమంది ఈనిధివి విరాళాలు అందచేసారు. ఈకార్యక్రమంలో శ్రీ వాసవీకన్యాకాపరమేశ్వరి వైశ్యసంఘ కార్యధర్శి నంబూరి మూర్తి,కోశాధికారి వరదా సూరిబాబు,సమారాధన కమిటి చైర్మన్ నందిపాటి శ్రీను,ట్రేజరర్ అప్పన్న వీరన్న, వంకాయల కాశీ, కె.వి. మావుళ్ళయ్య, కాళ్ళకూరి బుజ్జి, నూలు కృష్ణ, శ్రీకాకోళపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టుల భర్తీకై 26నుండి డివైఎఫ్ఐ, ఎస్.ఎఫ్.ఐ బైక్‌యాత్ర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోనూ, పరిశ్రమల్లోనూ ఖాళీ పోస్టులను భర్తీచేయాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26, 27, 28తేదీలలో బైక్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి వి.కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు ఎన్నికల ముందు యువతకిచ్చిన హామీలు అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయన్నారు. ఏడాదికి 2కోట్లు ఉద్యోగాలు, రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం అనే నినాదం గాలిలో దీపంలా కలిసిపోయాయన్నారు.

# చిత్రభాను

## సైరా: నరసింహా రెడ్డి ఇంకా ఎప్పుడు మొదలు??


సైరా నరసింహా రెడ్డి టాలీవుడ్ చాలా ఇంట్రస్ట్ గా ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్. టైతిల్ ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇంత హైప్ ఉన్న సినిమా ఇంకా ఒక్క న్యూస్ కూడా చెప్పటం లేదు. మెగాస్టార్ కెరీర్ లోనే ఇన పెద్ద బడ్జెట్ సినిమా ఇంతవరకూ రాలేదు. ఇంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ ని



ప్రకటించీ ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావటం లేదు. పాత్రలూ, టెక్నీషియన్లూ అంతా సిద్దంగానే ఉన్నారు. అయినా అటు నిర్మాత రామ్ చరణ్ గానీ ఇటు దర్శకుడు సురేందర్ రెడ్డి గానీ ఏమీ చెప్పటం లేదు. ఆగమేఘాల మీద కథ సిద్దం చేసిన దర్శకుడు సురేందర్ రెడ్డి ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నారు అనే విషయం ఎవ్వరికి అర్థం కావడం లేదు. సినిమా టైటిల్ ను ఫిక్స్ చేసి నెలలు కావొస్తోంది. కొన్ని నెలల క్రితమే స్టార్ట్ చేస్తామని చెప్పిన నిర్మాత రామ్ చరణ్ ఇంకా సినిమాను పట్టాలెక్కించలేదు. దర్శకుడు సురేందర్ రెడ్డి కూడా విదేశాలకు వెళ్లి గ్రాఫిక్స్ నిపుణులను కలిసి వచ్చాడు. అతను రాగానే అక్టోబర్ 20న మొదలవుతుందని చిత్ర యూనిట్ చెప్పింది. అయితే ఇప్పుడు మళ్లీ మరొక డేట్ ని ఫిక్స్ చేసుకుందట సైరా చిత్ర బృందం. అన్నీ ఒకేసారి సెట్ అయిన తర్వాత డిసెంబర్ మొదటి వారంలో సినిమాను మొదలు పెట్టి ఏ మాత్రం ఆపకూడదని అందరు అనుకున్నట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ కూడా అప్పుడు కొంచెం ఖాళీగా ఉంటాడట. దీంతో చిత్రాన్ని ఒక్కసారి సెట్స్ పైకి తీసుకెళితే అంతా సెట్ అవుతుందని డిసెంబర్ లోనే స్టార్ట్ చెయ్యాలని ఫిక్స్ అయ్యారు. మరి ఆ డేట్ అప్పుడైనా స్టార్ట్ చేస్తారో లేదా చూడాలి. నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. అలాగే అమితాబ్ - జగపతి బాబు అండ్ సుదీప్ వంటి అగ్రనటులు సినిమాలో నటిస్తున్నారు.

## వైరల్ అవుతున్న శ్రీదేవి ముద్దుల ఫొటో

శ్రీదేవి టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్న మార్క్ లేకుండా మొత్తం ఇండియన్ సెల్యులాయిడ్ మీదనే అందాల, నటనా సంతకం చేసిన నటి. గ్రేట్ డైరెక్టర్ అని పిలుచుకునే రామ్‌గోపాల్ వర్మ తాను స్వయంగా శ్రీదేవికి ఎంతటి అభిమానినో చెప్తూనే ఉంటాడు. దాదాపు మూడు తరాల అభిమానులని తన వైపుకు తిప్పుకున్న శ్రీదేవి. ఇప్పటికీ వార్తల్లో, సినిమాల్లో తరచూ



ఉంటూనే ఉంది. ఆమె మీద వచ్చే ఏ వార్త అయినా ఇంట్రస్ట్ గానే చూస్తూంటారు. కొన్నళ్ళ కిందట షార్ట్స్, టీ షర్ట్ లో గ్లామర్ ఏమాత్రం తగ్గని ఫొటోలు చూసి ఔరా..! అనుకున్నారంతా.. ఈ వయసులో శ్రీదేవి అందాలు చెక్కు చెదరలేదని పలువురు అభిమానులు పొగిడేస్తుంటే...మరికొందరేమో ఈ శ్రీదేవి ఈ వయసులో ఇంత హాట్ హాట్ ఫోటోలు పోస్టు చేయడం ఏమిటని ముక్కున వేలేసుకున్నారు. 50 ఏళ్ల వయసులోనూ శ్రీదేవి అతిలోక సుందరిలా నవనవలాడుతోందంటూ మీడియా కోడై కూసింది. ఈ పరిణామాలతో శ్రీదేవి ఒక్కసారిగా షాకైంది. ఆ ఫొటోలు ఎలా ట్విట్టరోకి వచ్చాయో అర్థం కావడం లేదని....బహుషా ఇది మా పిల్లల పనే అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేసింది. తనకు తెలియకుండానే ఈ ఫొటోలు ట్విట్టర్లోకి వచ్చాయని వివరణ ఇచ్చుకుంది.

## ఢిల్లీ మార్కెట్‌లో అగ్నిప్రమాదం.. 100 షాపులు బుగ్గి..



న్యూఢిల్లీ: ఢిల్లీలోని కమ్లా మార్కెట్లో అర్థరాత్రి దాటాక భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దాదాపు 100 షాపులు మంటల్లో చిక్కుకున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన కమ్లా మార్కెట్‌కు చేరుకుని పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు. కాగా ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ వీరేంద్ర సింగ్ మాట్లాడుతూ... మూడు చోట్ల మంటలు విపరీతంగా చెలరేగాయి. మంటలు ఆర్పేందుకు మొత్తం 30 ఫైర్ ఇంజన్లు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చింది. మంటలు రేగకుండా ఇప్పటికీ చర్చబర్చే పనిలో సిబ్బంది ఉన్నారు... అని వెల్లడించారు.

కాగా ఇవాళ ఉదయం పంజాబ్‌లోని లుథియానాలో మరో భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షింగర్ సినిమా థియేటర్ సమీపంలోని నూలు మిల్లులో పెద్దఎత్తున మంటలు చెలరేగుతున్నాయి. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మొత్తం 12 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

## పాములు, సాలీళ్లకు ఎందుకు భయపడతామంటే...



బెర్లిన్: ప్రపంచంలో పాములకు, సాలీళ్లకు ఏమాత్రం భయపడని వారు చాలాకొద్దిమంది మాత్రమే ఉంటారు. మరికొంతమంది కలలో ఇవి కనిపించినా అదిరిపడు తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందనే దానిపై ఇటీవల శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం నిర్వహించి, ఫలితాలు వెల్లడించారు. దీనికి ప్రధాన కారణం వారు చిన్నప్పుడు వీటిని చూసి అమితంగా భయపడి ఉంటారని వెల్లడైంది.

ఈ కారణంగానే వారిలో భయం పెరుగుతూ వస్తున్నదని శాస్త్రవేత్తలు తెలిపారు. జర్మనీకి చెందిన మ్యాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ సారధ్యంలో ఈ పరిశోధన జరిగింది. 40 నుంచి 60 మిలియన్ సంవత్సరాలుగా ఇటువంటి విషజంతువులు మానవజాతి మధ్యనే మనుగడ సాగించడంతోనే వాటిపై భయం ఏర్పడుతున్నదని వారు తేల్చిచెప్పారు.

చివరికి 6 నెలల చిన్నారులకు పాము లేదా సాలీడు ఫొటోను చూపిస్తే భయపడతారట! ఈ వయసులోని వారు దేనినీ సరిగా గ్రహించలేకపోయినప్పటికీ, పామును చూస్తే భయపడటంపై శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.

## మూఢ నమ్మకాలకు చట్టంతో కట్టడి..!

బెంగళూరు : మూఢ నమ్మకాలతో చేపట్టే చర్యలను ఇక ఎంత మాత్రమూ ఉపేక్షించరాదని కర్ణాటక సర్కారు నిర్ణయించింది. అమానవీయ సాంఘిక చర్యలు, చేతబడి నివారణ, నిర్మూలన బిల్లు-2017 పేరుతో రూపొందించిన ముసాయిదా బిల్లును ఇటీవల కేబినెట్ ఆమోదించింది. అమానవీయ చర్యలను ఇకపై నేరంగా పరిగణిస్తారు. నవంబరులో బెళగావిలో జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ప్రవేశపెడతారు. ఇలాంటి బిల్లు తేవడం దేశంలో ఇదే తొలిసారి. ఎన్నికల ముందు బిల్లును తెరపైకి తేవడం చర్చనీయాంశమైంది. కర్ణాటకలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మడెస్నాన, నగ్నపూజలకు స్వస్తి పలకాలని బిల్లులో ప్రధానంగా చేర్చారు. కర్ణాటకలో క్షుద్రపూజలు, నగ్నపూజలు అధికమనే పేరుంది.

సమాజ సేవకుల సలహాల మేరకు... మూఢ నమ్మకాలకు స్వస్తి పలికేలా చట్టం తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రాలతో రోగాన్ని నయం చేసే విధానం, చేతితో శస్త్ర చికిత్సలు జరుపుతామనే ప్రచారం, మంత్రాలతో పశువుల నుంచి పాలు పెరిగేలా చేస్తామనడం, దెయ్యం పట్టిందని, దాన్ని విడిపిస్తామంటూ ప్రజలను చిత్రహింసలకు గురిచేయడం, పూర్వజన్మ పాపపరిహారం అంటూ లైంగిక క్రియలకు ప్రేరేపించడం, దైవానుగ్రహమంటూ నగ్నంగా ప్రార్థనలు చేయడం, బాణామతి పేరిట ఇళ్లపై రాళ్లు విసరడం, గర్భంలోని శిశు వు లింగాన్ని మార్చేస్తామంటూ జరిగే ప్రచారం, అగ్నిగుండాలలో నడవడం, ఎంగిలి ఆకులపై పొర్లు దండాలు తదితర చర్యలపై నిషేధం విధించింది.

***వీటికి మినహాయింపు***

తొలుత జ్యోతిష్యాలు, వాస్తును కూడా చేర్చినప్పటికీ సంఘ్‌పరివార్ సంస్థల అభ్యంతరంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. జ్యోతిష్యం, వాస్తును ఈ నిషేధం నుంచి మినహాయించారు. మతపరమైన స్థలాల్లో ప్రదక్షిణ, యాత్ర, పరిక్రమ వంటి చర్యలు చేపట్టవచ్చు. హరికథ, కీర్తన, ప్రవచన, భజన, సంప్రదాయ కళల బోధన, ఆచరణ, ప్రచారం చేసుకోవచ్చు. బిల్లుకు చట్టబద్ధత వస్తే మూఢ నమ్మకాలను కొనసాగించేవారికి ఏడాది జైలుశిక్షతోపాటు రూ.5 వేలకు తగ్గకుండా జరిమానా విధిస్తారు.

## న్యూక్లియర్ బాంబర్లపై అమెరికా మహా నిర్ణయం

వాషింగ్టన్ : అమెరికాకు కిమ్ జోన్ ఉన్ భయం పట్టుకుంది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత తొలిసారి వాయు సేనను నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరింది. అణ్వాయుధాలు అమర్చిన యుద్ధ విమానాలు రోజులో 24 గంటలూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరింది. దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ కాలేదు, కానీ బీ-52 యుద్ధ విమానాలు యుద్ధ సన్నద్ధంగా ఉండటం 1991లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత ఇదే తొలిసారి.

డిఫెన్స్ వన్ వెల్లడించిన వివరాల ప్రకారం అణ్వాయుధాలతో కూడిన అమెరికా యుద్ధ విమానాలు అనుక్షణంగా సంసిద్ధంగా ఉంటాయి, ఆదేశాలు జారీ అయిన మరుక్షణం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉంటాయి.

ఉత్తర కొరియా అణ్వాయుధాలతో దూకుడు ప్రదర్శించడం, కిమ్ జోంగ్ ఉన్ వైఖరిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోరాట దృక్పథాన్ని చూపిస్తుండటం, రష్యా సాయుధ దళాల క్రియాశీలత వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ సన్నాహాలను ఏదైనా ప్రత్యేక కార్యక్రమం కోసం చేయడం లేదని, అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నామని అమెరికా వాయు సేన చీఫ్ ఆఫ్ స్టాఫ్ డేవిడ్ గోల్డ్‌ఫీన్ చెప్పారు.

## స్నేహం కోసం హీరోను మార్చేసిన త్రివిక్రమ్..



టాలీవుడ్‌లో మాటల మాంత్రికుడు, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌కు ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. అందుకు ప్రధాన కారణం ఆయన వ్యక్తిత్వం. పాటించే విలువలు. ఎవరికైనా మాట ఇస్తే దానిని పక్కాగా అమలు చేయడానికి ప్రయత్నిస్తాడు అనే పేరు త్రివిక్రమ్‌కు ఉంది. మానవ సంబంధాలకు కూడా మంచి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా సినిమాల్లో కూడా వాటిని బలంగా చూపుతాడు. గతంలో ఇచ్చిన మాట కోసం తాజాగా ఎన్టీఆర్ చిత్రంలో ఓ హీరోనే మార్చారనే ఓ నిరాధారమైన వార్త వెలుగులోకి వచ్చింది. ఆ వార్త సారాంశం ఏమిటంటే.. తాజాగా ప్రారంభమైన ఎన్టీఆర్ చిత్రంలో ఓ కీలకమైన పాత్ర ఉందట. ఆ పాత్ర కోసం ముందుగా నారా రోహిత్‌ను అనుకొన్నారట. ఎన్టీఆర్, నారా రోహిత్ ఇద్దరూ నందమూరి కుటుంబానికి చెందిన వారే కావడంతో సినిమాకు ఓ క్రేజ్ కూడా వస్తుంది అని ఆశించారు. కానీ తీరా షటింగ్ ప్రారంభమయ్యే సరికి నారా రోహిత్ ఈ చిత్రంలో లేడనే విషయం ఆసక్తిని రేకెత్తించింది. నారా రోహిత్ స్థానంలో ప్రస్తుతం తన మిత్రుడు సునీల్ తెరపైకి రావడం ఫిలిం సర్కిల్స్‌లో చర్చనీయాంశమైంది. ఈ డిసిషన్ వెనుక గతంలో సునీల్‌కు త్రివిక్రమ్ మాటివ్వడమే అనే మాట వినిపిస్తున్నది.

కామెడీ నటుడిగా విశేష ప్రజాదరణను కూడగట్టుకొన్న సునీల్ హీరో అవతారం ఎత్తాడు. మొదట్లో విజయాలు పలకరించినా ఆ తర్వాత ముఖం చాటేశాయి. హీరోగా స్థిరపడటానికి సునీల్ సిక్స్ ప్యాక్ లాంటి ప్రయోగాలు చేశాడు. కానీ ఈ మధ్య బొత్తిగా విజయాలు లేవు. దాంతో సునీల్‌లో టెన్షన్ మొదలైంది.



## విద్యార్థులు చేతుల శుభ్రత పాటించాలి

### విన్స్ జోనల్ చైర్మన్ విజయ్‌కుమార్

నర్సీపట్నం : చేతులు శుభ్రత పాటించాలని విన్స్ జోనల్ చైర్మన్ భేతిరెడ్డి విజయ్‌కుమార్ అన్నారు.

మంగళవారం నర్సీపట్నం రోటరీ క్లబ్, భగవతుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేతుల పరిశుభ్రత, ఆరోగ్యంపై బలిఘట్టం జెడ్పీహెచ్ స్కూల్‌లో అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం, చేతుల శుభ్రం తదితర విషయాలను విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థుల కళ్లకు అద్దం పట్టేలా చూపించారు. ఈ సందర్భంగా విన్స్ జోనల్ చైర్మన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలు శుభ్రత పాటించాలన్నారు. అన్నం తినకముందు, తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు.

చేతులు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దంగేటి వెంకట్రావు, భగవతుల చారిటుబుల్ ట్రస్టు ప్రతినిధి శ్రీనివాసరావు, బలిఘట్టం హెచ్ఎం శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలియో దినోత్సవంపై ర్యాలీ

నర్సీపట్నం : ప్రపంచ పోలీయో దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పెదబొడ్డేపల్లి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలియో చుక్కలు వేయించాలి..పోలియో రహిత దేశంగా మార్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ చైర్మన్ భేతిరెడ్డి విజయ్‌కుమార్ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దంగేటి వెంకటరావు, ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాసరావు, ఆర్‌సిఎం స్కూల్ ఉపాధ్యాయులు రామకృష్ణ, అల్లు అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్‌లో

# భారత్‌కు స్వర్ణం



దిల్లీ: ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ పోటీల్లో భారత్ శుభారంభం చేసింది. 10మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో జీతూ రాయ్-హీనా సిద్ధూ జోడీ స్వర్ణ పతకం కైవశం చేసుకుంది. ఫ్రాన్స్ రజత పతకాన్ని కైవశం చేసుకోగా.. చైనా కాంస్యంతో సరిపెట్టుకుంది.

ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ పోటీలు తొలిసారి భారత్ వేదికగా జరుగుతున్నాయి. ఫైనల్ పోటీల కోసం జరిగిన క్వాలిఫైయింగ్‌లో అగ్రస్థానంలో నిలిచిన జీతూ జోడీ ఆ తర్వాత జరిగిన ఫైనల్‌లోనూ అదే ప్రదర్శన కొనసాగించారు. దీంతో ఫైనల్లో జీతూ-సిద్ధూ జోడీ 483.4 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 481.2 పాయింట్లతో ఫ్రాన్స్, 418.2 పాయింట్లతో చైనా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

సొంతగడ్డపై స్వర్ణపతకం సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. స్వర్ణం గెలిచినప్పటికీ ఇప్పటికీ మాపై ఎంతో ఒత్తిడి ఉంది. సొంత అభిమానులు మధ్య మాపై అంచనాలు పెరిగాయి. దీంతో గతకొద్ది రోజుల నుంచి ఇద్దరం కలిసి ప్రాక్టీస్‌లో పాల్గొన్నాం అని పతకాలు స్వీకరించిన అనంతరం జీతూ-సిద్ధూ జోడీ తెలిపారు.

---

3వేలమంది పోలీసులతో

## అసెంబ్లీ బందోబస్తు : సీపీ



హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు కల్పిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బందోబస్తుపై శాసనసభ స్పీకర్ మధుసుదనాచారి, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్‌తో సమీక్షించామన్నారు. శాంతిభద్రతలకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

---

## అణ్వస్త్రాలకు, పర్యావరణ సమస్యలకు

# మనిషి చేతిలోనే పరిష్కారం

### గీతం 'వర్సిటీలో అమెరికన్ గాంధీ బెర్నిమేయర్



సాగర్‌నగర్: జాతుల మధ్య వైషమ్యాలు, మానవ సమాజంలో అసమానతలు, అణ్వస్త్ర ఆయుధాల వినియోగం, 'పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోగలిగేది మనిషి చేతిలోనే ఉందని ముఖ్యంగా సమాజంలో ప్రతి ఒక్కరూ గాంధీలా ఆలోచించగలిగితే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని ప్రముఖ సామాజిక కార్యకర్త, అమెరికన్ గాంధీగా పేరొందిన బెర్నిమేయర్ అభిప్రాయపడ్డారు. గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో మంగళవారం తేది: 24-10-2017 న ఏర్పాటయిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. గాంధీ మహాత్ముడి మార్గం మార్టిన్ బాథర్ కింగ్, మండేలా వంటి వారిని ఎందరినో ప్రభావితం చేసిందని అయితే భారతీయ సమాజంలో వివిధ వర్గాల ప్రజలు, చివరికి యువతరం గాంధీపై విరుద్ధమైన ఆలోచనలతో ఉండటం బాధించిందన్నారు. గాంధీ సత్యశోధన ద్వారా ప్రపంచానికి మార్గం చూపారని తన జీవితంలో తప్పులను సహితం అంగీకరించి ప్రజల కోసం వారి సుఖశాంతుల కోసం తపన పడేవారని పేర్కొన్నారు. అగ్రరాజ్యంగా పేర్కొనే అమెరికా అణుబాంబుల స్థావరంగా తయారయిందని అమెరికన్ సమాజంలో శాంతికాముకులు ఉన్నప్పటికీ అక్కడి ప్రభుత్వాల యుద్ధ కాంక్ష అశాంతికి దారితీస్తోందన్నారు. సత్యం, అహింసలతో ప్రపంచాన్ని సంతోషంగా ఉంచవచ్చునన్న నమ్మకం తనలో ఉందని బెర్ని మేయర్ పేర్కొన్నారు. గాంధీ మార్గాన్ని యువత లోతుగా అర్థం చేసుకోగలిగితే జీవితంలో అడుగడుగునా సంతోషానికి దగ్గర కావచ్చునన్నారు. గాంధీని అనుసరించడానికి తనను అమితంగా ప్రభావితం చేసిన విషయాలను ఆయన వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మనిషి మనుగడ సాధించాలంటే గాంధీని అనుసరించడం ఒక్కటే మార్గదర్శకం అన్నారు.

కార్యక్రమంలో భాగంగా బెర్ని మేయర్‌ను గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు సన్మానించారు. ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఆసియా దేశాలకు విశాఖ నుంచి

# కార్గో వెస్సెల్స్ ప్రారంభం





విశాఖ సిటీ: విశాఖ కంటైనర్ టెర్మినల్ చొరవతో విశాఖ నుంచి ఫెర్రో అల్లాయ్‌లు, భారీ ఖనిజములు, రసాయనాలు, అల్యూమినియం, సీఫుడ్స్ మరియు ఇతర సరకుల రవాణాకై భారత దేశపు తూర్పు కోస్తా ప్రాంతం విశాఖ నుంచి సుదూరపు తూర్పు, సౌత్ ఈస్ట్ ఏషియాకు మార్గం సుగమం కానుంది. విశాఖ నుంచి చైనా/ కొరియా మరియు ఇతర ఆసియా దేశాలకు సరుకు రవాణాకు కార్గో సర్వీసుల వెసల్స్ ద్వారా అందదించనున్నారు.

విశాఖ పోర్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు కార్గో సర్వీసుల వెసల్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు పోర్టు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# బెజవాడ దుర్గమ్మ లడ్డూ ధర పెంపు

విజయవాడ: బెజవాడ కనకదుర్గమ్మ ప్రసాదాలు భక్తులకు ప్రియం కానున్నాయి. మంగళవారం జరిగిన పాలక మండలి సమావేశంలో లడ్డూలతో పాటు వివిధ సేవల ధరలను పెంచాలని నిర్ణయించారు.

**పాలకమండలి నిర్ణయాలివే..**

లడ్డూ ధర రూ.10 నుంచి రూ.20కి పెంపు

రూ.100 ధరతో తొలిసారిగా భక్తులకు శ్రీచక్ర లడ్డూ అందుబాటులోకి

మల్లికార్జున మహామండపం, కనకదుర్గనగర్‌లో భక్తుల కోసం రెండు షెడ్లు నిర్మాణం

మల్లికార్జున మహామండపం ద్వారా వచ్చేవారికి ప్రస్తుతానికి ఉచితంగా లిఫ్ట్ సౌకర్యం

దసరా ఉత్సవాల్లో పనిచేసిన ఉద్యోగులకు ప్రోత్సాహకంగా రూ.5వేలు

తలనీలాల టిక్కెట్ ధర రూ.15 నుంచి రూ.20కి పెంపు

---

## పెద్దాయన మొండితనం : బీసీసీఐకి శాపం!



దిల్లీ: ఆ పెద్దాయన మొండితనం.. అధికారుల అలసత్వం.. బీసీసీఐ పాలిట శాపంగా మారింది. ఇప్పుడు దాదాపు రూ.850 కోట్లు పరిహారంగా చెల్లించాల్సి వస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి 2011లో రద్దు చేసిన కోచి టస్కర్ కేరళ ఫ్రాంచైజీకి రూ.800 కోట్ల కన్నా ఎక్కువ పరిహారం చెల్లించాల్సిన గత్యంతరం లేని దుస్థితిని ఎదుర్కొంటోంది బీసీసీఐ.

కోచి టస్కర్స్ రూ.850 కోట్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. దీన్ని మేం ఐపీఎల్ జీసీ సమావేశంలో చర్చించాం.

---

## ఇండియన్ టీమ్‌లో

# రంగు, జాతి, మతానికి చోటు లేదు!




న్యూఢిల్లీ: ఆయనో ఐపీఎస్ ఆఫీసర్.. కానీ ట్విట్టర్‌లో నోరు జారాడు. ఇండియన్ టీమ్‌లో ముస్లింలకు చోటివ్వరా అంటూ ప్రశ్నించాడు. ఇది చూసి ఒళ్లు మండిన హర్భజన్‌సింగ్.. ఆయనకు దిమ్మదిరిగే రిప్లై ఇచ్చాడు. ఆ ఐపీఎస్ ఆఫీసర్ ఎవరో కాదు.. గతంలో 2002 గుజరాత్ అల్లర్ల కేసులో మోదీ పాత్రపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన సంజీవ్ భట్. అప్పట్లో ముస్లింలపై దాడులు చేయాలని మోదీ హిందువులకు పిలుపునిచ్చిన మీటింగ్‌కు తాను వెళ్లినట్లు ఈ భట్ చెప్పుకున్నాడు. మళ్లీ ఇన్నాళ్లకు ఓ వివాదాస్పద ట్వీట్‌తో వార్తల్లో నిలిచాడు. ఇండియన్ టీమ్‌లో ఎంతమంది ముస్లింలు ఉన్నారు? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఇప్పటివరకు ఇలా ఒక్క ముస్లిం సభ్యుడు లేకుండా ఉన్న సందర్భాలు ఎన్ని ఉన్నాయి? ముస్లింలు క్రికెట్ ఆడటం మానేశారా? లేక సెలక్టర్లు మరెవరి బాటలోనో వెళ్తున్నారా? అంటూ పరోక్షంగా మోదీని ఉద్దేశించి ఓ ట్వీట్ చేశాడు.

---


# గమనిక: పన్ను మినహాయింపుదారులారా

Quote Your TAN & PAN

## 30 సెప్టెంబరు, 2017న ముగియు రెండవ త్రైమాసికమునకు టిడిఎస్ స్టేట్‌మెంట్‌ను ఇ-ఫైలు చేయండి

## 31 అక్టోబరు, 2017 లోగా

**ఫైల్:**

- 31 సెప్టెంబరు, 2017న ముగిసిన త్రైమాసికానికి టిడిఎస్ స్టేట్‌మెంటు 31 అక్టోబరు, 2017 లో ఇ-ఫైలు చేయండి.
- టిడిఎస్ స్టేట్‌మెంట్ ఫైలింగ్‌లలో జాప్యానికి భారీగా మూల్యం రూ. 200/- చొప్పున ప్రతీ సంవత్సరం చెల్లించాల్సియుంది. ట్యాక్సు చెల్లించాల్సిన మొత్తం కన్నా అపరాధ రుసుము ఎక్కువకాకుండా చూసుకోవాలి.

**డౌన్‌లోడ్:**

- ఫార్మ్ 16ఎ రూపంలో టిడిఎస్ సర్టిఫికేట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. 7 అక్షరాల టిడిఎస్ సర్టిఫికేట్ నెంబరును తప్పనిసరిగా వెబ్‌సైట్: http://www.tdscpc.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ట్రేసస్ పోర్టల్ నుండి టిడిఎస్ సర్టిఫికేట్‌ను డౌన్‌లోడ్ చేయలేము సరియైన ప్యాన్‌ను కానీ/లేదా తప్పుగా ప్యాన్‌ను కోట్ చేసిగాని
- ఫారం 27క్యూలో పేర్కొన్న పాన్ లేని ఆ స్థానికులయినచో ట్రాన్సాక్షన్ బేస్ట్ రిపోర్టు (టిబిఆర్)ను డౌన్‌లోడ్ చేసుకోగలరు.

**జారీ:**

- టిడిఎస్ సర్టిఫికేట్ జారీ ఫారం 16ఎ రూపంలో జీతం కాకుండా ఇతర ఆదాయం ఏదైనా ఉంటే 30 సెప్టెంబరు, 2016 లోగా ముగిసిన త్రైమాసిక వ్యవధికి గాని 15 నవంబరు, 2017 లోగా చెల్లించాలి.
- టిడిఎస్ సర్టిఫికేట్‌ల జారీలో జాప్యాలకు రోజుకి 100/- చొప్పున ప్రతీ రోజూ విధించబడుతుంది. చెల్లించాల్సిన / సేకరించిన సొమ్ము కన్నా అపరాధ సొమ్ము అధికంగా కాకుండా చూసుకోవాలి.

- పన్ను తగ్గించుకొని మరియు జమచేయని మినహాయింపుదార్లు గడువు తేదీలోగా దానిని వెంటనే జమ చేయగలరు.
- మినహాయింపుదార్లు అందరూ ట్రెసెస్ పోర్టల్: http://www.tdscpc.gov.in లో తమను తాము నమోదు చేసుకోగలరు.
- డిడక్టీ యొక్క పాన్‌ను సరిగా కోట్ చేసి నా యొక్క బకాయిగల ట్యాక్స్ క్రెడిట్‌ను పొందగలరు.
- అప్రమేయ తక్కువ చెల్లింపులను నివారించేందుకు చలానా యొక్క సిఐఎన్‌ను సరిగా కోట్ చేయగలరు.
- టిడిఎస్ స్టేట్‌మెంటులో పాన్ లేదా టాన్‌ను కోట్ చేయనిచో అది పెనాల్టీకు దారి తీస్తుంది.
- డిడక్టర్లు సిపిసి (టిడిఎస్) నుంచి అందిన ఇమెయిల్ ఎస్ఎమ్ఎస్‌లకు అవి అందిన ఏడు రోజులలోగా స్పందించి ప్రాథమిక పరిక్షలోనే అప్రమేయ పాన్ మరియు చలానా తప్పులను నివారించగలరు.
- ట్రేసేస్ సిస్టం నుంచి డౌన్‌లోడ్ చేయబడిన టిడిఎస్ సర్టిఫికేట్ మాత్రమే చెల్లుబాటు అయ్యే సర్టిఫికేట్
- పాన్ తప్పులను నివారించేందుకు ట్రేసేస్ పోర్టల్‌లో లభించే పాన్ టాన్ మాస్టర్‌ను డౌన్‌లోడ్ చేసుకోగలరు.
- త్రైమాసికానికి టిడిఎస్/టిసిఎస్‌లు వర్తించే లావాదేవీలు జరపనిచో ఇదే విషయాన్ని ట్రేసేస్ పోర్టల్‌తో ఫైలు చేయనందుకు వివరణను ఉపయోగించి తెలియచేసి టిడిఎస్ స్టేట్‌మెంటును ఫైలు చేయనందుకు అందే నోటీసును నివారించగలరు.

davp 15401/13/0078/1718

@IncomeTaxIndia

Visit: www.incometaxindia.gov.in www.cleanmoney.gov.in

Download: "AAYKAR SETU" Taxpayers Services Module & Mobile applications

Income Tax Department

Central Board of Direct Taxes


VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com